అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..




4

## నిన్నటి తరం అడుక్కుతింటుంది

- నేటితరం చూసి చూడనట్లు వ్యవహరిస్తుంది
- రేపటి తరానికిచ్చే సందేశం ఇదేనా?


WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 2 సంచిక -50 బుధవారం 23 ఏప్రిల్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# యూపీఎస్సీ ఫలితాల్లో తెలుగు విద్యార్థుల సత్తా

- యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్-2024 తుది ఫలితాలు విడుదల
- దేశవ్యాప్తంగా మొత్తం 1009 మంది అభ్యర్థులు ఎంపిక
- తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు విద్యార్థులకు ఉత్తమ ర్యాంకులు
- ఇ. సాయి శివానికి 11వ ర్యాంక్, బన్నా వెంకటేశ్‌కు 15వ ర్యాంక్

UPPSC 2లో

# సౌదీ పర్యటనకు భారత ప్రధాని మోడీ

## జెట్ ఫైటర్లతో స్వాగతించిన సౌదీ

న్యూఢిల్లీ,ఏప్రిల్ 22(జర్నలిస్ట్ వార్త): ప్రధాని నరేంద్రమోదీ మంగళవారం సౌదీ అరేబియా పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా అరుదైన సందర్భం చోటుచేసుకుంది. ఎన్నడూ లేనివిధంగా ఆ దేశం మోదీని ప్రత్యేకంగా స్వాగతించింది. మోదీ ప్రయాణిస్తున్న విమానం సౌదీ అరేబియా గగనతలంలోకి ప్రవేశించగానే.. రాయల్ సౌదీ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఎఫ్-15 విమానాలు దానిని అనుసరించి, సగౌరవంగా స్వాగతించాయి.





# బాలికలు భళా

- ఇంటర్ ఫలితాల్లో 74శాతం ఉత్తీర్ణతతో సత్తా చాటిన అమ్మాయిలు
- ఫస్టియర్‌లో65.96, సెకండియర్‌లో 65.65శాతం ఉత్తీర్ణత నమోదు
- ఫలితాల్లో అగ్రస్థానాన నిలిచిన మేడ్చల్, ములుగు జిల్లాలు
- రీకౌంటింగ్, రీవాల్యూయేషన్‌కు వారం రోజులు గడువు
- మే 22 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు ఉత్తీర్ణులైన
- డిప్యూటీ సిఎం భట్టి అభినందనలు

హైదరాబాద్: రాష్ట్ర ఇంటర్మీడియేట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలు విడులయ్యాయి. ఈసారి ఫలితాల్లోనూ మళ్లీ బాలికలే ముందంజలో ఉన్నారు. ఈ పరీక్షల్లో మొదటి సంవత్సరం 65.96 శాతం ఉత్తీర్ణత సాధించగా, రెండో సంవత్సరం విద్యార్థుల్లో 65.65 శాతం మంది ఉత్తీర్ణతను సాధించారు. ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో 73.83 శాతం మంది బాలికలు ఉత్తీర్ణతను సాధించగా, సెకండియర్‌లో 74.21 శాతం బాలికలు పాస్ అయ్యారు. మరోవైపు ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో 57.83 శాతం బాలురు ఉత్తీర్ణత సాధించగా, రెండో ఏడాదిలో 57.31 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. విద్యార్థులు తమ ఫలితాలను tgbie.cgg.gov.in, results.eenadu.net వెబ్‌సైట్‌లలో తెలుసుకోవచ్చు.



## జమ్ముకశ్మీర్‌లో పర్యాటకులపై

# ఉగ్ర దాడి



### పహల్గాంలోని బైసరన్ వ్యాలీ ఎగువ ప్రాంతంలో ఘటన

## 20 మందికి పైగా మృతి?

- జమ్మూ కశ్మీర్ లో దాడికి పాల్పడింది మేమే: టీఆర్ఎఫ్
- లష్కరే తోయిబా సంస్థకు అనుబంధంగా పనిచేస్తున్న టీఆర్ఎఫ్!
- ఉగ్రవాదులను వదిలే ప్రసక్తి లేదు
- హోంమంత్రి అమిత్ షాకు మోడీ ఫోన్
- ఘటనను తీవ్రంగా ఖండించిన ప్రధాని, అమిత్ షా

జమ్మూ కాశ్మీర్ఏప్రిల్ 22(జర్నలిస్ట్ వార్త): జమ్మూ కాశ్మీర్‌లో ప్రముఖ పర్యాటక కేంద్రమైన పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. దక్షిణ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పరిధిలోని బైసరన్ మైదాన ప్రాంతంలో మంగళవారం మధ్యాహ్నం ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. ఈ దాడిలో 20 మందికి పైగా మరణించినట్టు జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. మృతుల్లో విదేశీ పర్యాటకులు కూడా ఉన్నట్టు సమాచారం. కాగా, ఈ క్రూరమైన దాడికి తామే బాధ్యులమని పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' ప్రకటించుకుంది.



## మహేశ్ బాబుకు ఇడి నోటీసులు





# ముగిసిన సిఎం పర్యటన

- నేడు హైదరాబాద్‌కు తిరిగి రాక
- హిరోషిమాను సందర్శించిన సిఎం బృందం
- అణుదాడి మృతులకు నివాళి

హైదరాబాద్,ఏప్రిల్ 22(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం జపాన్ పర్యటన విజయవంతంగా ముగిసింది. ఈ పర్యటన ద్వారా రాష్ట్రానికి భారీ స్థాయిలో పెట్టుబడులు, ఉద్యోగావకాశాలు వచ్చాయి. ఇప్పటివరకు మొత్తం రూ.12,062 కోట్ల విలువైన

## తెలంగాణలో ఠారెత్తిస్తున్న ఎండలు

45 డిగ్రీలకు చేరుతుందని హెచ్చరిక



## ముక్కు నేలకు రాసి సిఎం రేవంత్ రాజీనామా చేయాలి





# భూభారతి అమలు బాధ్యత కలెక్టర్లదే

## కలెక్టర్లను ఆదేశించిన మంత్రి పొంగులేటి

హైదరాబాద్, ఏప్రిల్ 22(జర్నలిస్ట్ వార్త): ప్రభుత్వ ఆలోచనలు, ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి చట్టం అమలుపై కలెక్టర్లు మరింత ప్రత్యేక శ్రద్ద వహించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి మంగళవారం నాడు చీఫ్ సెక్రటరీ శ్రీమతి శాంతికుమారితో కలిసి భూభారతి ,ఇందిరమ్మ ఇండ్లు, ఎల్ ఆర్ ఎస్ తదితర అంశాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన చిరస్మరణీయమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని ఈ చట్టాన్ని అమలు చేయవలసిన బాధ్యత కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. భూభారతి చట్టంపై పైపైనే కాకుండా లోతుగా అధ్యయనం చేసి ప్రజల్లోకి వెళ్లాలని కలెక్టర్‌సకు సూచించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలుచేస్తున్న నాలుగు మండలాల్లోని 56 రెవెన్యూ గ్రామాలకు గాను 16 గ్రామాల్లో ఈనెల 17వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని, ఇప్పటివరకు ఈసదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించి ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో 1076, నారాయణపేట జిల్లా మద్దూర్ లో 233, కామారెడ్డి జిల్లా లింగంపేట 810 ,ములుగు జిల్లా వెంకటాపురంలో 3786 మొత్తం 5,905 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

# యూపీఎస్సీ ఫలితాల్లో తెలుగు విద్యార్థుల సత్తా

(మొదటి పేజీ తరువాయి)
దేశవ్యాప్తంగా లక్షలాది మంది అభ్యర్థులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (సీఎస్ఈ) 2024 తుది ఫలితాలు వెలువడ్డాయి. ఈ మేరకు యూపీఎస్సీ మంగళవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ ఫలితాల్లో 1,009 మందిని యూపీఎస్సీ ఎంపిక చేయగా, జనరల్ కేటగిరీలో 335 మంది, ఈడబ్ల్యూఎస్ నుంచి 109 మంది, ఓబీసీ నుంచి 318 మంది, ఎస్సీ కేటగిరీ నుంచి 160 మంది, ఎస్టీ కేటగిరీ నుంచి 87 మంది చొప్పున ఎంపికయ్యారు.కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఏఎస్), ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపీఎస్), ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (ఐఎఫ్ఎస్) సహా 25కు పైగా సర్వీసుల్లోని వెయ్యికి పైగా పోస్టులు ఉన్నాయి.ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షల అనంతరం మొత్తం 2,845 మంది అభ్యర్థులు తుది దశగా జరగనున్న ఇంటర్వ్యూకు అర్హత సాధించారు. సివిల్ సర్వీసెస్ ఎంపిక ప్రక్రియలో భాగంగా 2024 జూన్ 16న ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించగా, జులై 1న ఫలితాలు వెలువడ్డాయి. అనంతరం సెప్టెంబర్ 20 నుంచి 29 వరకు మెయిన్స్ పరీక్షలు జరిగాయి. వాటి ఫలితాలను డిసెంబర్‌లో ప్రకటించారు. మెయిన్స్‌లో ఉత్తీర్ణులైన వారికి 2025 జనవరి 7 నుంచి ఏప్రిల్ 17 వరకు రెండు సెషన్లలో ఢిల్లీలో ఇంటర్వ్యూలు నిర్వహించి తాజాగా తుది ఫలితాలను ప్రకటించింది.ఈ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు తమ సత్తా చాటారు. సాయి శివాని 11వ ర్యాంకుతో సత్తా చాటారు. బన్నా వెంకటేశ్ 15వ ర్యాంకు, అభిషేక్ శర్మ 38వ ర్యాంకు, రావుల జయసింహారెడ్డి 46వ ర్యాంకు, శ్రవణ్ కుమార్ రెడ్డి 62వ ర్యాంకు, సాయి చైతన్య జాదవ్ 68వ ర్యాంకు, ఎన్. చేతనరెడ్డి 110వ ర్యాంకు, చెన్నంరెడ్డి శివగణేష్ రెడ్డి 119వ ర్యాంకు సాధించారు.జాతీయస్థాయిలో టాప్ 10 ర్యాంకర్ల జాబితాను కూడా యూపీఎస్సీ ప్రకటించింది. వారిలో శక్తి దుబే, హర్షిత గోయెల్, డోంగ్రే అర్చిత్ పరాగ్, షా మార్గి చిరాగ్, ఆకాశ్ గార్గ్, కోమల్ పూనియా, ఆయుషి బన్సల్, రాజ్‌కృష్ణ ఝా, ఆదిత్య విక్రమ్ అగర్వాల్, మయాంక్ త్రిపాఠి ఉన్నారు.

# జమ్ముకశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్ర దాడి

(మొదటి పేజీ తరువాయి)
జమ్ము కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలో ఉగ్రవాదులు మరోసారి పంజా విసిరారు. పర్యాటకులపై జరిగిన కాల్పుల ఘటనలో ఒకరు మృతి చెందగా, ఆరుగురు గాయపడినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. ఈ సంఘటనతో పహల్గాంలో ఒక్కసారిగా భయాందోళనలు నెలకొన్నాయి.వివరాల్లోకి వెళితే, పహల్గాంలోని బైసరన్ వ్యాలీ ఎగువ ప్రాంతంలోని ఒక పర్యాటక రిసార్టు వద్ద ఈ దాడి జరిగింది. ఈ ప్రాంతానికి కేవలం కాలినడకన లేదా గుర్రాల ద్వారా మాత్రమే చేరుకునే వీలుంటుంది. ఇలాంటి ప్రాంతంలో పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. సైనిక తరహా దుస్తుల్లో వచ్చిన దుండగులు ఈ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని పక్కా ప్రణాళికతోనే ఈ దాడికి పాల్పడి ఉంటారని అధికారులు అనుమానిస్తున్నారు.

ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే భద్రతా బలగాలు, వైద్య బృందాలు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. గాయపడిన పర్యాటకులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. భద్రతా దళాలు ఆ ప్రాంతాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుని, దాడికి పాల్పడిన ఉగ్రవాదుల కోసం ముమ్మర గాలింపు చర్యలు చేపట్టాయి.

**ఉగ్రవాదులను వదిలే ప్రసక్తి లేదు**

**హోంమంత్రి అమిత్ షాకు మోడీ ఫోన్**

కాశ్మీర్ దాడి ఉగ్రవాదులను వదిలే ప్రసక్తి లేదు హోంమంత్రి అమిత్ షాకు మోడీ ఫోన్



ఘటనను తీవ్రంగా ఖండించిన ప్రధాని, అమిత్ షా

న్యూఢిల్లీ,ఏప్రిల్22(ఆర్ఎన్ఎ): జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన ఉగ్ర దాడిని ప్రధాని మోదీ తీవ్రంగా ఖండించారు. సౌదీ పర్యటనలో ఉన్న ఆయన.. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో ఫోన్‌లో మాట్లాడారు. దాడి ఘటన గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తగిన చర్యలు తీసుకోవాలని సూచించిన ప్రధాని.. తక్షణమే ఘటనాస్థలానికి వెళ్లి పరిస్థితి సమీక్షించాలని చెప్పారు. జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదులు దుశ్చర్యకు పాల్పడ్డారు. అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గామ్‌లోని పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు వచ్చిన టూరిస్టులపై కాల్పులకు తెగబడ్డారు. ఈ కాల్పుల్లో ఇప్పటి వరకు భారీగా ప్రాణ నష్టం వాటిల్లింది. అలాగే, అనేక మంది గాయపడ్డారు. ఈ ఘటనపై సౌదీ అరేబియా పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ ఆరా తీశారు. దాడి గురించిన వివరాలను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నుంచి అడిగి తెలుసుకున్నారు. సంఘటన స్థలాన్ని సందర్శించాల్సిందిగా అమిత్ షాకు ప్రధాని మోడీ ఆదేశించారు. ఘటనపై తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇక, ఎక్స్ వేదికగా స్పందించిన ప్రధాని మోడీ.. బైసరన్ లోయలోకి వెళ్లిన పర్యాటకులపై కాల్పులు జరిపిన ఉగ్రవాదులు తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని తెలిపారు. ఈ దాడికి పాల్పడిన వారిని ఎవరినీ కూడా వదిలి పెట్టమని హెచ్చరించారు. నిందితులను న్యాయస్థానం ముందు నిలబెడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ దాడుల్లో మరణించిన వారి కుటుంబాలకు ప్రధాన మంత్రి సంతాపాన్ని వ్యక్తం చేశారు. బాధితులకు సాధ్యమైనంత త్వరగా సహాయం అందిస్తామని ప్రధాని మోడీ చెప్పుకొచ్చారు. జమ్ము కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడి తర్వాత కేంద్రమంత్రి అమిత్ షా తన ఇంట్లో ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ మీటింగ్ లో వర్చువల్ గా జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాతో పాటు లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, పోలీసులు, పారామిలిటరీ భద్రతా సంస్థ, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ సీనియర్ అధికారులు హాజరయ్యారు. బైసరన్ లోయలో జరిగిన ఉగ్ర దాడి గురించి కీలక అంశాలపై చర్చించారు. పర్యటకులపై దాడి తీవ్రంగా బాధించింది. ఇందులో పాల్గొన్న వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. నేరస్థులపై అత్యంత కఠిన చర్యలు తీసుకుంటాం. ఘటన గురించి ప్రధాని మోదీకి వివరించాను. సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించాను. అత్యవసర భద్రతా సమీక్ష కోసం శ్రీనగర్ వెళు_న్నానని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ట్వీట్ చేశారు. పహల్గాంలో పర్యటకులపై ఉగ్రదాడిని జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ఖండించారు. దీనిని హేయమైన చర్యగా పేర్కొన్నారు. దాడికి పాల్పడినవారు మానవ మృగాలని, ఘటనను ఖండించేందుకు మాటలు రావడం లేదంటూ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.

# బాలికలు భళా

(మొదటి పేజీ తరువాయి)
మంగళవారం నాంపల్లిలోని ఇంటర్ బోర్డు కార్యాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇంటర్మీడియేట్ ఫలితాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి యోగితా రానా, ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య, పరీక్షల విభాగం అధికారులు పాల్గొన్నారు.

**ఫస్టియర్, సెకండియర్‌లో 65.81 శాతం ఉత్తీర్ణత**

ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు 4,88,430 మంది విద్యార్థులు రాయగా, 3,22,191 మంది ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్‌లో 65.96 శాతం ఉత్తీర్ణత నమోదైంది. అలాగే ద్వితీయ సంవత్సరంలో 5,08,582 మంది పరీక్షలు రాయగా, 3,33,908 మంది ఉత్తీర్ణులయ్యారు. సెకండియర్‌లో 64.8 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. ప్రథమ సంవత్సరం ఫలితాలలో జనరల్‌లో 1,89,638 మంది విద్యార్థులు ఎ గ్రేడ్ సాధించగా, 68,011 మంది బి గ్రేడ్, 27,069 సి గ్రేడ్, 9,134 మంది డి గ్రేడ్ సాధించారు. ఒకేషనల్‌లో 18,195 మంది మంది విద్యార్థులు ఎ గ్రేడ్, 9,585 మంది బి గ్రేడ్, 540 మంది సి గ్రేడ్, 19 మంది డి గ్రేడ్ సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరం రెగ్యులర్‌లో 1,93,285 మంది విద్యార్థులు ఎ గ్రేడ్ సాధించగా,25 మంది ప్రైవేట్ విద్యార్థులు ఎ గ్రేడ్ సాధించారు.

పెరిగిన ఉత్తీర్ణత

ఇంటర్మీడియేట్ ఫలితాలలో గత రెండేళ్లతో పోల్చితే ఏడాది ఉత్తీర్ణత శాతం పెరిగింది. 2023లో ప్రథమ సంవత్సరంలో 51.49 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, 2024లో 50.57 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. ఈ ఏడాది గత రెండేళ్ల కంటే అధికంగా 57.68 శాతానికి ఉత్తీర్ణత పెరిగింది.అలాగే ద్వితీయ సంవత్సరంలో 2023లో 66.81 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, 2024లో 63.86 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. సెకండియర్‌లో కూడా ఈ ఏడాది గత రెండేళ్ల కంటే అధికంగా 70.26 శాతానికి ఉత్తీర్ణత పెరిగింది.

**బాలికలదే పైచేయి**

ఇంటర్ ఫలితాలలో బాలికలే పైచేయి సాధించారు. ప్రథమ సంవత్సర ఫలితాలలో రాష్ట్ర సగటు 65.96 శాతం నమోదుకాగా, బాలికల ఉత్తీర్ణత 73.83 శాతం నమోదైంది. అలాగే ద్వితీయ సంవత్సర ఫలితాలలో రాష్ట్ర సగటు 65.65 శాతం నమోదుకాగా, బాలికల ఉత్తీర్ణత 74.21 శాతం నమోదైంది. ప్రథమ సంవత్సరం జనరల్‌లో 2,23,407 మంది బాలికలు పరీక్షలకు హాజరుకాగా, 1,64,876 ఉత్తీర్ణులయ్యారు. ఒకేషనల్‌లో 24,860 మంది బాలికలు హాజరు కాగా, 18418 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరం జనరల్‌లో 2,15,895 మంది బాలురు పరీక్షలకు హాజరు కాగా, 1,28,976 మంది ఉత్తీర్ణులయ్యారు.

**ఫస్టియర్‌లో మేడ్చల్, సెకండియర్‌లో ములుగు జిల్లాలు టాప్**

రాష్ట్ర ఇంటర్ ఫలితాల్లో మేడ్చల్, ములుగు జిల్లాల విద్యార్థులు సత్తాచాటారు. ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో మేడ్చల్ జిల్లా 77.21 శాతం ఉత్తీర్ణతతో ప్రథమ స్థానంలో నిలవగా, 76.36 శాతం ఉత్తీర్ణతతో రంగారెడ్డి జిల్లా ద్వితీయ స్థానంలో, 70.52 శాతం ఉత్తీర్ణతతో ములుగు జిల్లా తృతీయ స్థానంలో నిలిచాయి. మహబూబాబాద్ జిల్లాలో అత్యల్పంగా 48.43 శాతం ఉత్తీర్ణతతో చివరి స్థానంలో నిలిచింది. అదేవిధంగా సెకండియర్ ఫలితాల్లో 81.06 శాతం ఉత్తీర్ణతతో ములుగు జిల్లాకు ప్రథమ స్థానం, 80.24 శాతం ఉత్తీర్ణతతో కొమురం భీం జిల్లాకు ద్వితీయ స్థానం, 77.91 శాతం ఉత్తీర్ణతతో మేడ్చల్ జిల్లా తృతీయ స్థానంలో నిలిచింది. కామారెడ్డి జిల్లాలో అత్యల్పంగా 56.38 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

**ఎంపిసిలో అత్యధిక ఉత్తీర్ణత నమోదు**

ఇంటర్మీయేట్ ఫలితాలలో గ్రూపుల వారీ గా ఎంపిసి ఫస్టియర్‌లో 76.65 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, బైపిసిలో 67.88 శాతం, సిఇసిలో 45.56 శాతం, ఎంఇసి లో 65.53 శాతం, హెచ్ఇసిలో 34.51 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. అదేవిధంగా సెకండియర్ ఎంపిసిలో 72.23 శాతం, బైపిసిలో 71.93 శాతం, సిఇసిలో 46.92 శాతం, ఎంఇసిలో 56.96 శాతం, హెచ్ఇసిలో 46.26 శాతం మంది విద్యార్థులు పాసయ్యారు.

**మే 22 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ**

ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 22వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ప్రకటించారు. ఈ పరీక్షలకు సంబంధించిన ఫీజును బుధవారం (ఏప్రిల్ 23) నుంచి ఈనెల 30వ తేదీలోపు చెల్లించాలని పేర్కొన్నారు. అలాగే రీ వ్యాల్యుయేషన్, రీ వెరిఫికేషన్ కోసం ఈ నెల 30వ తేదీలోగా ఫీజు చెల్లించాలని అన్నారు. రీ కౌంటింగ్‌కు ఒక్కో పేపర్‌కు రూ.100, స్కాన్ చేసిన జవాబు పత్రాలు, రీ వెరిఫికేషన్ కోసం ఒక్కో పేపర్‌కు రూ.600 చెల్లించాలని పేర్కొన్నారు.

**సందేశాలు నివృత్తికి ఈ నెంబరుకు కాల్ చేయండి**

ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ఎలాంటి సందేశాలు ఉన్నా %helpdesk- ie@telangana.gov.in%కి ఈమెయిల్ చేస్తే సందేహాలు నివృత్తి అవుతాయి. లేకపోతే 9240205555 నెంబర్‌కు ఫోన్ చేయవచ్చు.

# మహేశ్ బాబుకు ఇడి నోటీసులు

హైదరాబాద్‌ఏప్రిల్ 22(జర్నలిస్ట్ వార్త):
టాలీవుడ్ సినీ హీరో మహేష్ బాబుకు ఇడి నోటీసులు ఇచ్చింది. సురానా గ్రూప్ , సాయి సూర్య డెవలపర్‌ల వ్యవహారంలో అధికారులు నోటీసులు ఇచ్చారు. ఈనెల 27న విచారణకు హజరు కావాలని నోటీసులో పేర్కొన్నారు. ఇటీవలే సాయి సూర్య, సురానా గ్రూప్‌లలో ఇడీ అధికారులు సోదాలు చేసిన విషయం విదితమే. యాడ్స్‌లో నటించినందుకు 3.4 కోట్లు తీసుకున్నట్లు ఇడి గుర్తించింది. ప్రమోషన్స్ కింద రెండు కంపెనీల నుండి నగదు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మొత్తం రూ. 5.9 కోట్లు తీసుకున్నారని రూ. 3.4 కోట్ల నగదు, రూ. 2.5 ఆర్‌టిజిఎస్ ద్వారా తీసుకున్నట్లు ఇడి అధికారులు గుర్తించారు. కాగా ఈనెల 16న హైదరాబాదులో సురానా గ్రూప్, సాయి సూర్య డెవలపర్లలో ఇడి అధికారులు సోదాలు చేసిన విషయం విదితమే. సురానా గ్రూప్, సాయి సూర్య డెవలపర్లలో ఇడి అధికారులు చేసిన సోదాల్లో భాగంగా సికింద్రాబాద్ బోయిన్‌పల్లిలోని సురానా ఇండస్ట్రీస్ ఎండి నరేంద్ర సురానా ఇంట్లో భారీగా నగదు పట్టుబడింది. సురానా ఇండస్ట్రీస్ అనుబంధ కంపెనీ, సాయి సూర్య డెవలపర్స్ సంస్థ ఎండి సతీశ్ చంద్రగుప్త ఇంట్లో కూడా భారీగా నగదును సీజ్ చేశారు.

సాయి సూర్య, సురానా కార్యాలయాల్లో పలు డాక్యుమెంట్స్ కూడా స్వాధీనం చేసుకున్నారు. కొన్ని రోజుల క్రితమే సాయి సూర్య డెవలపర్స్‌కు చెందిన సతీశ్‌ను సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం విదితమే. వట్టి నాగులపల్లిలో వెంచర్ పేరుతో డబ్బులు వసూలు చేసి సతీశ్ మోసం చేశారని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సైబరాబాద్ పోలీస్ కేసు ఆధారంగా సాయి సూర్య డెవలపర్స్‌పై ఇడి విచారణ చేపట్టింది. సురానా సంస్థ పలు షెల్ కంపెనీలు ఏర్పాటు చేసి అక్రమ లావాదేవీలకు పాల్పడినట్లు ఇడి అధికారులు గుర్తించారు. సునారా గ్రూప్ మూడు బ్యాంకులకు రూ. 3,986 కోట్లు ఎగ్గొట్టింది.

# సౌదీ పర్యటనకు భారత ప్రధాని మోడీ

## జెట్ ఫైటర్లతో స్వాగతించిన సౌదీ

(మొదటి పేజీ తరువాయి)
దీనికి సంబంధించిన వీడియోను విదేశాంగశాఖ షేర్ చేసింది. రెండు దేశాల మధ్య రక్షణ సహకారాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా అడుగులు పడతాయని ఈ ఆత్మీయ స్వాగతం చాటుతోంది. ప్రధాని రెండు రోజుల పర్యటనలో భాగంగా ఈ రోజు సౌదీ వెళ్లారు. ఇంధనం, వాణిజ్యం, రక్షణ వంటి పలు కీలక రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడం లక్ష్యంగా ఈ పర్యటన సాగనుంది. మోదీ, సౌదీ అరేబియా యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్‌ల నడుమ ఇటీ-వల జరిగిన చర్చల తర్వాత ఇరుపక్షాల మధ్య పలు ఒప్పందాలు కుదిరాయి. భారత్, సౌదీ అరేబియాల మధ్య ఇప్పటికే బలమైన వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది. సౌదీ అరేబియా యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ జెడ్డాలో ల్యాండ్ అయ్యారు. దీనిపై ప్రధాని ఎక్స్ వేదికగా స్పందించారు. 'ఈ పర్యటన రెండు దేశాల మధ్య స్నేహాన్ని మరింత బలోపేతం చేయనుంది. ఈ రోజు, రేపు పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఎదురుచూస్తున్నానుని చెప్పారు. మోదీ ఆ దేశానికి వెళ్లడం ఇది మూడోసారి కావడం విశేషం. ఇటీవల సౌదీతో మనబంధం బలోపేతం కావడంతో మోడీకి ఆదరణ పెరుగుతోంది.

# ముగిసిన సిఎం రేవంత్ రెడ్డి పర్యటన

## నేడు హైదరాబాద్‌కు తిరిగి రాక

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం జపాన్ పర్యటన విజయవంతంగా ముగిసింది. ఈ పర్యటన ద్వారా రాష్ట్రానికి భారీ స్థాయిలో పెట్టుబడులు, ఉద్యోగావకాశాలు వచ్చాయి. ఇప్పటివరకు మొత్తం రూ.12,062 కోట్ల విలువైన పెట్టుబడులు, దాదాపు 30,500 ఉద్యోగాలు ఈ పర్యటన ద్వారా సాధ్యమయ్యాయి. మారుబెని కంపెనీ : హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ-లో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు మారుబెని కంపెనీతో ఒప్పందం కుదిరింది. ప్రారంభ పెట్టుబడి: ...1,000 కోట్లు, మొత్తం అంచనా పెట్టు-బడి: ...5,000 కోట్లు-ఉద్యోగాలు: 30,000. హైదరాబాద్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఒప్పందం. పెట్టు-బడి: ...10,500 కోట్లు. తోషిబా ట్రాన్స్ మిషన్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ ఇండియా : రుద్రారంలో విద్యుత్ పరికరాల తయారీ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఒప్పందం. పెట్టు-బడి: ...562 కోట్లు-జపాన్‌లో 500 ఉద్యోగ నియామకాలకు టామ్‌కామ్, టెర్న్, రాజ్ గ్రూప్ సంస్థల మధ్య ఒప్పందం కుదిరింది.జపాన్ పర్యటన ముగించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు. హైదరాబాద్ చేరుకున్న తర్వాత, నేరుగా సంగారెడ్డికి వెళ్లనున్నారు. సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి కుమార్తె ఎంగేజ్‌మెంట్ కార్యక్రమంలో సీఎం హాజరుకానున్నారు.

# ముక్కు నేలకు రాసి సిఎం రేవంత్ రాజీనామా చేయాలి



హైదరాబాద్‌ఏప్రిల్ 22(జర్నలిస్ట్ వార్త):
రాష్ట్ర ముఖ్యమంత్రిగా, హోం మంత్రి, కొడంగల్ ఎంఎల్ఏగా లగచర్లలో పోలీసులు చేసిన దౌర్జన్యానికి బాధ్యత తీసుకొని రేవంత్‌రెడ్డి ముక్కు నేలకి రాసి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్ చేశారు. దళిత గిరిజనులపై జరిగిన అరాచకాలు, లైంగిక వేధింపులకు బాధ్యత వహించి సిఎం రాజీనామా చేసి క్షమాపణ కోరేవారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి ఏమాత్రం సిగ్గు లేనందునే ఇంకా సిఎంగా కొనసాగుతున్నారని మండిపడ్డారు. అధికారం మదంతో విర్రవీగుతున్న రేవంత్ రెడ్డి చెంప మీద కొట్టినట్టుగా జాతీయ మానవ హక్కుల కమీషన్(ఎన్‌హెచ్ఆర్‌సి) రిపోర్ట్ ఇచ్చిందని అన్నారు. లగచర్ల ఆడబిడ్డలను లైంగికంగా హింసించిన పోలీసులను సర్వీస్ నుంచి డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు. మూడేళ్లలో మళ్లీ బిఆర్ఎస్సే అధికారంలోకి వస్తుందని, రేవంత్ రెడ్డికి ప్రైవేటు సైన్యంలాగా ఓవరాక్షన్ చేస్తున్న పోలీసు అధికారులను వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు.రిటైర్డ్ అయి ఏ మూలలో దాక్కున్నా పట్టుకొచ్చి హిసాబ్ కితాబ్ బరాబర్ చేస్తామని అన్నారు. నందీనగర్‌లో నివాసంలో మంగళవారం లగచర్ల బాధితులు కెటిఆర్‌ను కలిసి బిఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం రూ.లక్ష విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా కెటిఆర్ మీడియాతో మాట్లాడుతూ, లగచర్ల రైతులను పోలీసులు చిత్రహింసలు పెట్టి, దారుణంగా కొట్టారని ఎన్‌హెచ్ఆర్‌సి రిపోర్ట్‌లో చెప్పారని అన్నారు. ఒక మనిషిని ఎన్ని రకాలుగా శారీరకంగా చిత్రవధ చేసే అవకాశం ఉంటుందో అన్ని రకాలుగా లగచర్ల గిరిజనులను పోలీసులు హింసించారని ఆవేదన వ్యక్తం చేశారు. హీర్యానాయక్‌కు ఛాతిల గుండెనొప్పి వస్తే బేడీలు వేసి ఆసుపత్రికి తీసుకుపోయారని పేర్కొన్నారు. ప్రభుత్వ దమనకాండకు బలైన లగచర్ల రైతులు తెలంగాణ భవన్‌కు వస్తే న్యాయం దక్కేలా చూస్తామని వాళ్లకు తమ పార్టీ తరపున మాటిచ్చామని, లగచర్ల బాధితులను ఢిల్లీ దాకా తీసుకుపోయి మానవ హక్కుల కమిషన్, జాతీయ ఎస్‌సి, ఎస్‌టి కమిషన్, జాతీయ మహిళా కమిషన్‌ను తమ పార్టీ నేతలు కలిశారని గుర్తు చేశారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన దుర్మార్గమైన పనిని బిఆర్ఎస్ దేశం దృష్టికి తీసుకుపోయిందని చెప్పారు. దేశంలో ఇంకా న్యాయం, ధర్మం బతికే ఉన్నాయని, మానవత్వం కూడా మిగిలే ఉన్నదని ఎన్.హెచ్.ఆర్.సి రిపోర్ట్‌తో స్పష్టం అయిందని తెలిపారు. హెచ్.సి.యూ భూముల విషయంలోనూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారాన్ని అడ్డం పెట్టుకుని బడా ఆర్థిక మోసానికి పాల్పడిందని ఇటీవల సుప్రీం కోర్టు నియమించిన సెంట్రల్ ఎంపవర్ కమిటీ నివేదిక ఇచ్చిందని అన్నారు. ఎన్‌హెచ్ఆర్‌సి కూడా అధికారం మదంతో విర్రవీగుతున్న రేవంత్ రెడ్డి చెంప మీద కొట్టినట్టుగా రిపోర్ట్ ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వానికి బుద్ధి వచ్చేదాకా కొట్లాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. ఇంత కష్టంలో కూడా తమ గురించి ఆలోచించి బిఆర్ఎస్ రజతోత్సవ సభకు విరాళం ఇచ్చిన లగచర్ల ఆడబిడ్డలకు కెటిఆర్ ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణలో ఠారెత్తిస్తున్న ఎండలు

## 45 డిగ్రీలకు చేరుతుందని హెచ్చరిక



హైదరాబాద్‌ఏప్రిల్ 22(జర్నలిస్ట్ వార్త):
తెలంగాణలో ఎండలు ముదురుతున్నాయి. వరుసగా ఎండల తీవ్రత పెరిగింది. ఉష్ణోగ్రతలు ఠారెత్తిస్తున్నాయి. ఈ క్రమంలో వాతావరణ శాఖ పలు జిల్లాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్‌లను జారీ చేసింది. ఈ నెల 23న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు రెడ్ అలర్ట్, ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, భూపాలపల్లి జిల్లాలకు ఆరెంజ్ జారీ చేసింది. ఈ నెల 24, 25 తేదీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు, ఉమ్మడి నిజామాబాద్, జగిత్యాల జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇవాళ, రేపు, ఎల్లుండి వడగాలులు వీచే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు వృద్ధులు, పిల్లలు బయటకు రావొద్దని సూచించింది. రేపటు÷-నంచి 3 రోజుల పాటు- 45 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

# హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్

## - వరంగల్ డిఎంహెచ్ఓ డాక్టర్ బి. సాంబశివరావు







**వరంగల్/ఏప్రిల్ 22(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా ఐఎంఏ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు అధ్యక్షతన మంగళవారం హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ హజ్ యాత్రికుల అసోసియేషన్ ప్రెసిడెంట్ సర్వర్ ఘాజీ సహకారంతో హజ్ యాత్రికులకు సంబంధించిన వ్యాక్సినేషన్ వేయడం జరిగిందన్నారు. ఈ వ్యాక్సినేషన్ వేయడం వలన ఎవరికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశమే లేదన్నారు. పవిత్రమైన యాత్రలో పాల్గొని, ఆరోగ్యవంతంగా తిరిగి రావలసిందిగా ఆకాంక్షించారు. జిల్లా ఇమినైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్ పర్యవేక్షణలో జిల్లాలో వైద్యులు డాక్టర్ ఆచార్య, డాక్టర్ జునైద్ ఖాన్, డాక్టర్ కిరణ్, డాక్టర్ భరత్ కుమార్, డాక్టర్ రహేలా తస్వీర్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, విద్యాసాగర్, రవీందర్, నితిన్ రెడ్డి, సంజీవ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. యాత్రకు చెందిన 55 మందికి పూర్తి వ్యాక్సినేషన్ అందించడం జరిగిందన్నారు. జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లా నుండి వచ్చిన ఇద్దరు హజ్ యాత్రికులకు క్వార్డరి వాలెంట్ మేనిగోకకల్ మీనింజైటీస్ వ్యాక్సిన్, సీజనల్ ఇన్ఫెక్షన్ వ్యాక్సిన్, బయో ఓరల్ పోలియో వ్యాక్సిన్ మూడు రకాల వ్యాక్సినేషన్ వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, హజ్ యాత్ర కమిటీ సిబ్బంది నుజారుద్దీన్, గులాం హుస్సేన్, అఫ్జల్ మోహినుద్దీన్, అమిరుద్దీన్, సఫియోద్దీన్, ఖాజా షర్ఫుద్దీన్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం కావడానికి కృషి చేశారని తెలిపారు.

# బాలికల పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం

- విద్యా సంవత్సరంలో పాఠశాల సాధించిన ప్రగతిపై చర్చ
- విద్యార్థుల తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే పురోగతి సాధ్యం
- పర్వతగిరి బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ పి.అపర్ణ






**పర్వతగిరి/ఏప్రిల్ 22(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలోని పిఎం శ్రీ బాలికల పాఠశాలలో మంగళవారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ విద్యాసంవత్సరంలో పాఠశాల సాధించిన ప్రగతిపై చర్చించారు. ఇంత వరకూ నిర్వహించిన 12 పేరెంట్స్, టీచర్ మీటింగ్‌లలో ప్రస్తావించిన ముఖ్య అంశాలను పునఃసమీక్షించారు.

పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యంగా ఉన్న తల్లిదండ్రుల కమిటీ సభ్యులందరిని ఈ సందర్భంగా సన్మానించారు. వారి సహకారం వల్ల పాఠశాల పలురకాల పురోగతిని సాధించగలిగిందని ప్రిన్సిపాల్ పి.అపర్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న పిఎం శ్రీ కార్యాచరణ గురించి సమగ్రంగా తెలియజేశారు. ఈ సమావేశంలో ప్రత్యేక ఆకర్షణగా పీఎం శ్రీ సెల్ఫీ పాయింట్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఇల్లందుల రాణి, వైస్ చైర్మన్ వేల్పుల కుమారస్వామి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అంతే కాకుండా పేరెంట్స్ కమిటీ సభ్యులు మంకాల యాదగిరి, మేకరి మల్లికార్జున్, ముజ్జిగ అనిల్ రావు, ములుగురు సుమన్, సుమలత, శ్రీ విద్య, గోగుల లావణ్య, ఐలపాక స్వప్న, బిర్రు కరుణాకర్, పెయింటర్ కుమార్, గోపాల్, యాకోబు, నరేష్, బండారి రాజు, మౌనిక, తదితరులు పాల్గొని ప్రోత్సాహకంగా పాఠశాలలోని ప్రతి క్లాసులో ఫస్ట్, సెకండ్, థర్డ్ వచ్చిన విద్యార్థులకు మెమెంటోలు అందించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ప్రోత్సాహాన్ని పెంపొందించేలా ఉండటం గమనార్హం. ఈ కార్యక్రమం విద్యా రంగానికి తల్లిదండ్రుల మద్దతు ఎంత ముఖ్యమో చాటిచెప్పింది.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

## - రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

- ఏప్రిల్ 30 లోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రతి దశలో లబ్ధిదారులకు సహకారం అందించాలి
- భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కృషి
- ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ ఫీజులో 25 శాతం రాయితీ గడువు పొడిగింపు ఉండదు
- ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ఎల్.ఆర్.ఎస్ పై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్







**వరంగల్/ఏప్రిల్ 22(జర్నలిస్ట్ వార్త):** పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్ద సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలను అందిస్తుందని మంత్రి తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడత లో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షించేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, జనాభా ఆధారంగా గ్రామాలకు, మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలు, మున్సిపల్ వార్డులో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30 లోపు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అన్నారు. ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద లక్ష రూపాయలను ఇటీవలే విడుదల చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పెద్ద సంఖ్యలో గ్రౌండ్ అవుతున్న నేపథ్యంలో ఎక్కడ సామాగ్రి ధరలు అనుభవంగా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాపారులు ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని, బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నందున, ప్రతి మండల కేంద్రంలో ఇసుక అందుబాటులో పెట్టాలని మంత్రి తెలిపారు. మండలంలో నిర్మించిన మోడెల్ ఇండ్లు నమూనాలను లబ్ధిదారులకు చూపించాలని మంత్రి అధికారులకు సూచించారు. పేదలకు ఇంటి నిర్మాణంలో ప్రతి దశ లోను అధికారులు సహాయం అందించాలని మంత్రి పేర్కొన్నారు. వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పూర్తి చేసి, నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. 5 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తున్నందున అత్యంత నిరు పేదలకు మొదటి విడతలో ఎంపిక చేయాలని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ లో అత్యుత్తమ మార్కులు వచ్చిన యువకులను తాత్కాలిక ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇంజనీర్లుగా నియమిస్తున్నామని, వీరికి అవసరమైన శిక్షణ అందించి త్వరలోనే మండలాలకు కేటాయిస్తామని మంత్రి తెలిపారు. ప్రతి మండలంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ, సదరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల సహాయం త్వరగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలలో స్లం ఏరియాలో జి ప్లస్ 3 మోడల్ లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించేందుకు వీలుగా లబ్ధిదారులు ముందుకు వస్తే రాబోయే విడత లలో చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. భూ భారతి చట్టం రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 4 మండలాలలో ముందస్తుగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఈ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సూచించారు. 4 మండలాలో రెవెన్యూ సదస్సులు పూర్తిచేసుకున్న తర్వాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఒక మండలం నుంచి తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి జిల్లాకు అవసరమైన సర్వే సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో తూచ తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు, జిల్లా స్థాయి ఉన్నతాధికారుల పై అధికంగా ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రజలకు భారం కాకుండా 25 శాతం రాయితీని అందించామని, దీనినే ముఖ్యమంత్రి ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించారని అన్నారు. మరోసారి ఎల్.ఆర్.ఎస్ 25 శాతం రాయితీ గడువు పొడిగింపు ఉండదని, ఈ అంశాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకుని వెళ్లి, ఆమోదం పొందిన దరఖాస్తుల ఫీజులు వసూలు చేసి, క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గణపతి, జిల్లా సహకార అధికారి నీరజ, ఆర్డీఓ లు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, జిడబ్ల్యూఎంసీ ఉప కమిషనర్ ప్రసన్న రాణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన గురుకుల విద్యార్థులు




**పర్వతగిరి/ఏప్రిల్ 22(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ఉత్తమ ఫలితాలను సాధించిందని ప్రిన్సిపల్ పి అపర్ణ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ ఫలితాలలో ద్వితీయ సంవత్సరం బైపిసికి చెందిన జి. పూజ 949 మార్కులతో మొదటి స్థానంలో నిలిచింది. ఎంపీసీ ద్వితీయ సంవత్సరానికి చెందిన కలకోట్ల శృతి 926 మార్కులతో మొదటి స్థానంలో నిలిచింది. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీలో మేడి పూజిత 435 మార్కులతో మొదటి స్థానం, బైపీసీలో తొక్కల శ్రావ్య 385 మార్కులతో మొదటి స్థానంలో నిలిచారు. ద్వితీయ సంవత్సరం 95 శాతం, మొదటి సంవత్సరంలో 75 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ తెలిపారు.

**మోడల్ స్కూల్:** మండల కేంద్రంలోని మరో స్కూల్ లో బి. రామకృష్ణ, (985/1000) ఎస్ శివాజీ(973/1000) ఉత్తమ ఫలితాలు సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ పెన్నా శ్రీదేవి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఘనంగా సన్మానించి, అభినందించారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**వర్ధన్నపేట/ఏప్రిల్ 22(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుంచి జారిపడి ముంజల అనిల్ మృతి చెందారు. ఈ కారణంగా అనిల్ కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆయన లేని లోటు తీర్చలేనిది అయినప్పటికీ, 2024 25 సంవత్సర కాలంలో అనిల్ తో పాటు చదువుకున్న తోటి విద్యార్థులు (స్నేహితులు) అతని కుటుంబ సభ్యులకు మంగళవారం 17వేల రూపాయల ఆర్థిక సహాయంగా అందజేశారు. సహాయం అందించిన వారిలో రాకేష్, రేణుక, అన్నపూర్ణ తదితరులు ఉన్నారు.

# వేసవి వడగాలుల నియంత్రణకు చర్యలు

## - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



**వరంగల్/ఏప్రిల్ 22(జర్నలిస్ట్ వార్త):** వేసవి వడగాలుల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో వేసవి వడగాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వడగాలులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. జూలై వరకు ఆశా కార్యకర్తల నుంచి జిల్లాస్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరూ అవసరమైన మేరకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. వడగాలుల వల్ల వచ్చే ప్రమాదాలు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ ప్రచార బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. సమ్మర్‌కు సంబంధించి జిల్లా, మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పట్టణాల్లో తాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. స్వచ్ఛంధ సంస్థల సహకారంతో ముఖ్యమైన పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చల్లని తాగునీరు, చాలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. సాంస్కృతిక సారధి కళాకారులతో వడగాల్పులపై ప్రచారం చేయాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్ల ద్వారా గ్రామాల్లో ప్రచారం చేయాలన్నారు. ఉపాధిహామీ పనులకు సంబంధించి సమయాలను మార్చుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు,ఆర్టీసీ బస్ స్టాండ్ లలో ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉంచాలని, పశువులు సంచరించే ముఖ్య కూడలలో నీటి కుండీలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామి రెడ్డి, డిఎంహెచ్ఓ సాంబశివరావు, పిడి హౌసింగ్ గణపతి, డిసిఓ నీరజ, ఆర్డీఓలు సత్యపాల్ రెడ్డి ఉమారాణి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పోరేట్ కాలేజీల ప్రకటనల్లో స్టార్లు

## అల్లు అర్జున్, శ్రీలీలలపై విద్యార్థి సంఘాల ఆగ్రహం



విజయవాడ,ఏప్రిల్ 22(జర్నలిస్ట్ వార్త): ఇటీవల ఐఐటి ,జేఈఈ ఫలితాలు వచ్చాయి. ఈ సందర్భంగా కార్పొరేట్ కాలేజీలు స్టార్స్ తో ప్రకటనలను గుప్పించడంపై వామపక్ష విద్యార్థి విభాగం ఎ.ఐ.ఎస్.ఎఫ్. మండిపడింది. అయ్యింది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ హీరోయిన్ శ్రీలీలపై ఫైర్ అయ్యింది. ఎందుకంటే వీరిద్దరూ కార్పొరేట్ కాలేజీలకు బ్రాండ్ అంబాసిడర్స్ వ్యవహరిస్తున్నారు. అయితే... వారు ఏ కాలేజీలను ప్రమోట్ చేస్తున్నారో... ఆ యా విద్యాసంస్థలు తప్పుడు ప్రకటనలు చేస్తున్నాయని ఎ.ఐ.ఎస్.ఎఫ్. ఆరోపించింది. బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేసిన నటీనటులపై కేసులు పెట్టినట్టుగానే వీరిపైన కూడా క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేసింది. కాలేజీలు, వాటి యాజమాన్యం చేసే దారుణాలను పట్టించుకోకుండా కేవలం కోట్ల పారితోషికానికి ఆశపడి ఇలాంటి ప్రకటనలు చేయడం తగదని ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ విజయవాడ సిటీ కౌన్సిల్ తెలిపింది. సహజంగా స్టార్స్ కార్పొరేట్ విద్యాసంస్థలను ప్రమోట్ చేస్తే... అక్కడ విద్యా, వసతి సౌకర్యాలు బాగుంటాయని విద్యార్థులు భావిస్తారని, కానీ కాలేజీలో చేరిన విద్యార్థుల జీవితాలతో ఆ యా సంస్థలు ఆడుకుంటున్నాయని వాపోయింది. వీరు నటించే యాడ్స్ కారణంగా విద్యార్థుల జీవితాలు నాశనం అవుతున్నాయని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అల్లు అర్జున్, శ్రీలీలపై చర్యలు తీసుకోవాలని ఎ.ఐ.ఎస్.ఎఫ్. డిమాండ్ చేసింది. కార్పొరేట్ కాలేజీలు ప్రభుత్వ నిబంధనలకు నీళ్ళు వదిలి, లక్షలు ఆర్జించడమే పరమావధిగా వ్యవహరిస్తున్నారు. లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ, లక్షలాది మంది విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. వారి నిర్వహిస్తున్న హాస్టల్స్ లో కనీస వసతులు కూడా ఉండకపోవడంతో విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఎ.ఐ.ఎస్.ఎఫ్. పేర్కొంది. ఇలాంటి కార్పొరేట్ కళాశాల అకృత్యాలను వాటి బ్రాండ్ అంబాసిడర్స్ గా వ్యవహరించే నటీనటులు గమనించాలని, చాలా కాలేజీలు ఎక్కడో నార్త్ లో వచ్చిన ర్యాంకులను తమ విద్యా సంస్థలకు వచ్చినట్టుగా చూపిస్తున్నారని, వీటి నిజానిజాల నిగ్గు తేల్చాల్సి ఉందని వారు డిమాండ్ చేశారు.

# నిరుపయోగకరమైన వస్తువులు బహిరంగ వేలం

**- ఆసక్తి కలవారు ఈరోజే తమ పేరు ధ్రువీకరించుకోవాలి**

**వరంగల్/ఏప్రిల్ 22(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ కేంద్ర కారాగారం, జిల్లా సబ్ జైల్లాధికారి కార్యాలయానికి చెందిన నిరుపయోగకరమైన వస్తువులను రేపు(బుధవారం) బహిరంగ వేలం వేస్తున్నట్లు సంబంధిత అధికారి మంగళవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. 24.04.2025 ఉ.11.00 గంటలకు డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్, వరంగల్ రేంజ్, వరంగల్ వారి సమక్షములో కేంద్ర కారాగారము, వరంగల్ మామునూర్ ప్రాంగణం నందు నిర్వహించే బహిరంగ వేలం పాటలో పాల్గొనేందుకు ఆసక్తి గలవారు వేలంపాటకు ఒక్క ముందు తమ పేరు ధ్రువీకరించుకుని వేలంలో పాల్గొనవలసిందిగా సూచించారు.

# హెచ్ఎంను ఎద్దుల బండిలో ఊరేగించిన విద్యార్థులు



**పర్వతగిరి/ఏప్రిల్ 22(జర్నలిస్ట్ వార్త):** ఉద్యోగ విరమణ పొందిన హెచ్ఎంను పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు ఎద్దుల బండిలో ఊరేగించారు. మండలంలోని బూరుగుమళ్ళ గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాల హెచ్ఎం మడత శ్రీనివాస్ మంగళవారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులుగా అనేక సేవలను అందించి, ఎంతోమంది విద్యార్థులను ఉత్తీర్ణులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయ వృత్తి అత్యున్నతమైనది అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శనం చేసి, పదవి విరమణ పొందిన శ్రీనివాస్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దామెర రాజశేఖర్, ప్రవీణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు లక్షలాదిగా తరలిరావాలి

**- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



**రాయపర్తి/ఏప్రిల్22(జర్నలిస్ట్ వార్త):**హన్మకొండ జిల్లా ఎల్క తుర్తి మండలంలో ఈ నెల 27 న నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు బిఆర్ఎస్ శ్రేణులు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు.ఒక కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటిసి రంగు కుమార్ గౌడ్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లెతాకుల రంగా రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి,తాళ్ళపల్లి సంతోష్ గౌడ్, కర్ర రవీందర్ రెడ్డి,సాయి గౌడ్, వేణుగోపాల్ రెడ్డి,యాదగిరి రెడ్డి,సంకినేని ఎల్లస్వామీ,చందు రాము యాదవ్,చందు సతీష్,ఉబ్బని సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో మెరిసిన గురుకుల పాఠశాల విద్యార్థులు



రాయపర్తి/ఏప్రిల్22(జర్నలిస్ట్ వార్త): రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం వెలువడిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరం బై.పి.సి. విభాగంలో అశ్విత 981/1000, ఎం.పి.సి. విభాగంలో పవిత్ర 954/1000,ఒకేషనల్ ఎం.ల్.టీ. విభాగంలో లయశ్రీ 991/1000 మార్కులు సాధించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో బై.పి.సి. విభాగంలో వర్షిత 435/440,ఎం.పీసీ. విభాగంలో శ్రీనిధి 445/470,ఒకేషనల్ ఎం.ల్.టీ. విభాగంలో హర్షిత 492/500 సాధించారు. ప్రథమ సంవత్సరంలో 96%, ద్వితీయ సంవత్సరంలో 98% ఉత్తీర్ణత సాధించారు.అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ సరిత,ఉపాద్యాయులు అభినందించారు.

# ఇంటర్ ఫలితాలలో విద్యార్థుల విజయభేరి.



**తల్లాడ/ఏప్రిల్22(జర్నలిస్ట్ వార్త):** ఇంటర్ ఫలితాలలో తల్లాడ స్థానిక కే.స్.ఎం జూనియర్ కళాశాల విద్యార్థులు విజయభేరి మోగించారు. మంగళవారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో విజయఢంకా మ్రోగించి రాష్ట్రస్థాయి మార్కులతో పాటు,మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎం.పీ.సీ .విభాగంలో కె. పూజిత మల్లారం 993 మార్కులు, ఎం.డి రజిమున్ బేగం మల్లారం 991 మార్కులు , కె.శరణ్య మల్లారం 990 మార్కులు, బై.పీ.సీ విభాగంలో ఎం. జ్యోతి 942 మార్కులు కె. ఏంజెల్ 925 మార్కులు సాధించారు.ప్రథమ సంవత్సరం ఎం.పీ.సీ విభాగంలో టి . ప్రణవి తల్లాడ 465 మార్కులు ,జి. శిరీష మల్లారం 459 మార్కులు ,టి .రేవతి ,జే. హన్సిక 458 మార్కులు ,బై.పీ.సీ విభాగంలో టీ .నీలిమ తల్లాడ 431 మార్కులు, సి.ఈ.సి విభాగంల ఎస్.కె 432 మార్కులు సాధించారు. గత కొన్ని సంవత్సరాలుగా విజయపరంపర కొనసాగిస్తూ తల్లాడ మండల స్థాయిలో ముందంజలో నిలుస్తున్న కె ఎస్ ఎం జూనియర్ కళాశాల విద్యార్థులను, ఉపాధ్యాయులను మండల విద్యాశాఖ అధికారి ఎన్. దామోదర్ ప్రసాద్ , జడ్.పి.ఎస్ హై స్కూల్ నూతనకల్ ప్రధానోపాధ్యాయులు . రమేష్ అభినందించారు. ఇంతటి ఘనత సాధించిన విద్యార్థులను కే.స్.ఎం విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి. ప్రవీణ్ , డైరెక్టర్ కోటగిరి. శ్రావణి ,ప్రిన్సిపల్,తాళ్లూరిరామారావు ఏ.వో.యాచమనేని .శశాంక్ తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.




# ఘనంగా ప్రపంచ ధరిత్రి దినోత్సవం

**పర్వతగిరి/ఏప్రిల్ 22( జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరి మండలం నారాయణపురం గ్రామంలో డబ్ల్యూ.డబ్ల్యూ. ఎఫ్, బీసీఎల్, హెచ్ అండ్ ఎం ప్రాజెక్టులో భాగంగా ప్రజ్వల్ సంస్థ ఆధ్వర్యంలో పి.యు మేనేజర్ హిమ వర్షిని, సిబ్బంది సమక్షంలో రైతులకు ధరిత్రి దినోత్సవం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పి.యు మేనేజర్ హిమ వర్షిని మాట్లాడుతూ ప్రపంచ భూమి దినోత్సవం అంటే ఇది వాతావరణ మార్పు, పర్యావరణ క్షీణితకు వ్యతిరేకంగా పోరాటంలో ప్రజలు అవగాహన పెంచుకోవడానికి, చర్యలు తీసుకోవడానికి, రైతులు చైతన్యం కావాలని ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా ధరిత్రి దినోత్సవం జరుపుకుంటారు. అదేవిధంగా ప్రజ్వల్ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు ఎప్పటికప్పుడు భూమి ఆరోగ్యం కొరకు సస్యరక్షణ పద్ధతులైన సాంప్రదాయ, యాంత్రిక/భౌతిక, జీవ, రసాయన పద్ధతులను పాటించాలని, పర్యావరణ అనుకూలతకు మన సహజ వనరులను సంరక్షించడం, పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతీ ఒక్కరి బాధ్యతని చెప్పుతూ రైతులలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ సంస్థ ప్రతినిధులు సుజాత, స్కైలాబ్ బాబు, బద్రు నాయక్, కోమల, వెంకటలక్ష్మి, మమత, అనిల్, గ్రామంలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు సత్వర పరిష్కారం

**-నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి -జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి భూభారతి చట్టం పై అవగాహన సదస్సు**








**చెన్నారావుపేట/ఏప్రిల్22(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం ద్వారా గ్రామాల్లోని భూ సమస్యలు సత్వర పరిష్కారం అవుతాయని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి భూ భారతి చట్టం -2025 పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ధరణి పేరుతో గత పాలకులు గ్రామాల్లో విచ్చలవిడి చేశారన్నారు.వందల ఎకరాల భూములను నిషేధిత జాబితాలో పెట్టి పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేశారన్నారు. చిన్న చిన్న పేరు మార్పులకు కూడా తహసీల్దార్, ఆర్డీవో లకు అధికారం లేకుండా చేసి జిల్లా కలెక్టర్ వద్ద అధికారాలను కేంద్రీకృతం చేసి సమస్యలను మరింత క్లిష్టతరం చేశాని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో భూ భారతి చట్టం ద్వారా అధికారాలను తహసీల్దార్, ఆర్డీవో లకు అధికారాలను అప్పగించి పెండింగ్ లో ఉన్న సాధా బైనామాలను క్లియర్ చేయాలని భూ భారతి చట్టంలో పేర్కొన్నట్లు తెలిపారు. అంతేకాక భూ భారతి చట్టం ద్వారా వారసత్వ హక్కుల్ని పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను నెల రోజులలో పూర్తి చేయాలని చట్టంలో చేర్చినట్లు తెలిపారు.ధరణి పేరుతో గ్రామాల్లో భూ రికార్డులు లేకుండా చేశారని గ్రామాలలో ఎవరైనా ప్రభుత్వ భూములకు అక్రమంగా పట్టాలు పొందితే వాటిని రద్దు చేసే అధికారం భూ భారతి చట్టంలో పొందుపరిచామని తెలిపారు. గ్రామాలలో భూ సమస్యలు ఉన్నవారు భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకొని తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. అనంతరం భూభారతి చట్టం గురించి జిల్లా కలెక్టర్ సత్య శారద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో ఉమారాణి, తహసిల్దార్ ఫణి కుమార్, నర్సంపేట మార్కెట్ ఛైర్మెన్ పాలాయి శ్రీనివాస్, మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, ఎంపీడీవో నల్ల శ్రీవాణి, మండల వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ లు సిద్దన రమేష్, తప్పెట రమేష్, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మ, మహిళ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూటి పావని, జిల్లా మహిళ కాంగ్రెస్ కార్యదర్శి రమా బాయి, ఆవుల రాములు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రూపిక శ్రావణ్ కుమార్, నాయకులు బొంత శ్రీను, కుంగుండె కుమారస్వామి, చెవ్వ వెంకటేశ్వర్లు, గిర్ధవర్లు మహమ్మద్ రషీద్, మమత, జూనియర్ అసిస్టెంట్ అంజద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# నిన్నటి తరం అడుక్కుతింటుంది

## - నేటితరం చూసి చూడనట్లు వ్యవహరిస్తుంది
## - రేపటి తరానికిచ్చే సందేశం ఇదేనా?



**వరంగల్/ఏప్రిల్ 21(జర్నలిస్ట్ వార్త):** ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరు సంపాదన వైపు పరుగు పెడుతున్నారనడానికి దానికి ఆశ్చర్యం లేక పోయింది. ఓ వృద్ధాప్యం కలిగిన వ్యక్తి వాహనదారులను భిక్షం అడుగుతున్నారు. ఆ దృశ్యాన్ని గ్రహించిన ఏ ఒక్కరు అతన్ని ఏంటని ప్రశ్నించిన పాపాన పోలేదు. ప్రతి ఒక్కరి ఆర్భాటం ఏమిటంటే ఎంతసేపు కుటుంబం, బ్యాంకు బ్యాలెన్స్, పిల్లల భవిష్యత్తు, చేస్తున్న ఉద్యోగం, వస్తున్న వేతనం, అయ్యే ఖర్చులు, పోయే ఖర్చులు, చివరకు మిగులు ఆదాయం ఇలా ప్రతిరోజు ఓకే మార్గంలో ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో ప్రతీ ఒక్కరి చుట్టూ ఏం జరుగుతుందో? ఎవ్వరూ గమనించలేని స్థితికి వెళ్ళిపోయారు. అందుకు నిదర్శనంగా వరంగల్ మహానగరం కాకతీయ యూనివర్సిటీ సమీపంలోని ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్ వద్ద ఓ వృద్ధుడు మండుటెండలో ప్రతి వాహనం వద్ద చేయి చాచి డబ్బులు అడుక్కుంటున్నాడు. విచిత్రమేమిటంటే కొంతమంది వాహనదారులు తమ వద్ద చిల్లర డబ్బులు ఉంటే తనకిచ్చి వెళుతున్నారు. మరి కొంతమంది చూసి చూడనట్లు వెళ్ళిపోతున్నారు. మరి కొంతమంది చిల్లర లేవు పెద్దాయన అంటూ తనను మందలించి వెళుతున్నారు. ఇక్కడ గుర్తుపెట్టుకోవాల్సిన విషయం ఏమిటంటే, నిన్నటి తరం అడుక్కుతింటుంటే నేటి తరానికి బాధ్యత ఏదీ? మండుటెండలో చేతులు చాచి అడుక్కునే పరిస్థితి ఎందుకు దాపురించిందని తనను తీసుకువెళ్లి ఏ లోటు రాకుండా చూసుకోవలసిన బాధ్యత తన కుటుంబ సభ్యులపై ఉంటుంది. వారు కాకపోతే ఇతరులు ఎవరైనా తనను చూసి రేపటి రోజు ఎవరికైనా ఇదే పరిస్థితి వర్తిస్తుందేమోనని జాగ్రత్తపడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే సమాజంలో ప్రస్తుతం ఏం జరుగుతుందన్న విషయం మనతో పాటు యువతరం అంటే రేపటి తరం ప్రతి వింతలో వీక్షిస్తూ ఉంటారు. మరి అప్పుడు రేపటి భవిష్యత్తు తరం వాళ్లు నేటి తరం వాళ్లకు భవిష్యత్తు ఇవ్వగలరా? అలాంటిది ఏంటని ఎవరి జీవితాన్ని వారు ప్రశ్నించుకుని యువతరమే మండుతున్న ఎండలకు వణికి పోతుంటే, దాదాపు 65 నుంచి 70 సంవత్సరాల వయసు కలిగిన వృద్ధుడు అడుక్కుని బ్రతకాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది?

### వృద్ధునికి అలాంటి పరిస్థితి ఎందుకు రావాలి?

వయసులో ఉన్నంతకాలం ఉద్యోగం చేయడమా? లేక ఏదైనా వృత్తిరీత్యా పనులు చేయడమా? లేక ఇంకా ఏదైనా జీవనోపాధి కోసం ఆరాటపడుతూ సంపాదించడమా? ఇలా అనేక రకాలుగా జీవితంతో పోరాటం చేసిన వారందరికీ చిట్టచివరగా వృద్ధప్యం వ్యాపిస్తుంది. అలాంటి పరిస్థితుల్లో రోడ్డుపైకి వచ్చి ప్రమాదకర పరిస్థితిల్లో దీనత్వం కలిగి చేయిచాచి ఇతరులను అడుక్కోవలసిన పరిస్థితి ఆయనకి ఎందుకు రావాలి? ప్రభుత్వం పెన్షన్ ఇవ్వడం లేదా? ఒకవేళ ఆయన ఇంట్లో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగం కలిగి ఉన్నారా? అందువల్లే అతనికి పెన్షన్ రావడం లేదా? ఒకవేళ వచ్చిన ఆ పెన్షన్ ఎవరైనా అతని వద్ద బలవంతంగా తీసుకుంటున్నారా? తనకు మూడు పూటలా తిండి పెట్టడానికి తన కుటుంబ సభ్యులు ఎవరైనా నిరాకరిస్తున్నారా? అసలేమై ఉంటుంది?

### రేపటి తరానికి ఇచ్చే సందేశం ఇదేనా?

పట్టుదలతో చదువుకుని, ఉద్యోగం కోసం ప్రయత్నం చేయాలి లేదా కుటుంబాన్ని పోషించుకునే క్రమంలో ఏదైనా పొట్టకూటి కోసం ఉపాధి పనులు చూసుకోవాలి, బలం ఉన్నంతకాలం ఏర్పడకుండా పనిచేసి, వృద్ధాప్యం వచ్చిన తర్వాత ఎవరికి ఎదురు చూడకుండా, దేనికోసం ఆరాటపడకుండా, రోడ్డుపైకి వెళ్లి చేయి చాచి అడుక్కు తింటే సరిపోతుందని రేపటి తరానికి నేటితరం ఇచ్చే సందేశం ఇదేనా? వరంగల్ హనుమకొండ పట్టణ పరిధిలో ఇలాంటి సందేహాలు తలెత్తుతున్నాయి.

### ఆయనకు ఆసరాగా ఎవరైనా ఉన్నారా? లేరా?

రోడ్డుపై మండుటెండలో ప్రాయాస పడుతూ అడుక్కుంటున్న ఆ పెద్దాయనకు ఎవరైనా ఆసరాగా ఉండే కుటుంబ సభ్యులు ఉన్నారా? లేక దురదృష్టవశాత్తు తను ఒక్కరే ఉంటున్నారా? ఒకవేళ ఉంటే తన జీవితమంతా త్యాగం చేసి కుటుంబాన్ని పోషించగా బ్రతికిన వారికి బాధ్యత లేదా అంటూ వారిని ప్రశ్నించాలి. వృద్ధప్యం కలిగిన తర్వాత తనను చూసుకున్న మాదిరిగానే రేపటి తరం నిదర్శనం ఇస్తోంది. అంతేతప్ప పల్లకిలో ఎక్కించుకుని ఊరేగించే పరిస్థితి ఉండదన్న సత్యాన్ని ప్రతి ఒక్కరు గమనించాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే వృద్ధాశ్రమం వద్ద అనేకమంది వృద్ధులు అక్కడే సేద తీరుతున్నారు. ప్రస్తుతం ఒక కుటుంబంలో కొడుకు, కోడలు ఉంటే ఇద్దరూ ఉద్యోగం చేస్తూ బిజీ కావడంతో తల్లిదండ్రులను సరిగ్గా చూసుకునే అవకాశం లేకపోయిందని కొంతమంది తమ తల్లిదండ్రులను వృద్ధాశ్రమం వద్ద వదిలిపెట్టి తమ పని చేసుకుంటున్నారు. మరి కొంతమంది విసుక్కుంటూ, మూడు పూటలకు బదులు ఒక్క పూట లేదా రెండు పూటలు భోజనం పెట్టి ఏదోలా చూసుకుంటున్నారు. ఇక ప్రస్తుతం ఓ వృద్ధున్ని చూస్తే మరి కొంతమంది తల్లిదండ్రులను అనాథలుగా చిత్రీకరించి రోడ్డుపై వదిలేశారనిపిస్తుంది.

### ఎవ్వరికి కనికరమే లేకపోయే

ట్రాఫిక్ పాయింట్ వద్ద అనేక వాహనాలు హడావిడిగా వస్తూ వెళుతూ ఉంటాయి. ఈ క్రమంలో సిగ్నల్ పడినప్పుడు వాహనాల వద్దకు వచ్చి అతను చేయి జాతి ఆకలేస్తుంది.. దయ చూపించండి అంటూ వేడుకుంటున్నాడు. ఈ క్రమంలో సహాయం చేసే వారు చేస్తున్నారు. మరి కొంతమంది చేయకుండానే వెళ్ళిపోతున్నారు. ఇదిలా ఉండగా గ్రీన్ సిగ్నల్ పడగానే వాహనాలు ఇష్టారీతిన వెళుతున్నాయి. ఈ క్రమంలో అతనికి ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే ఏంటి పరిస్థితి? చనిపోవడమేనా? కనీసం ఆ చుట్టు ప్రక్కల ఉన్న వ్యాపారస్తులు, కనీసం వాహనదారులు, ఇంకా చెప్పాలంటే అక్కడే బాధ్యతగా విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ అధికారులు తనకు జాగ్రత్తలు చెప్పాల్సిన కనికరం కూడా ఎవ్వరూ చూపించకపోవడం గమనార్హం.

కనీసం సహాయం చేయకపోయినా పర్వాలేదు కానీ జాగ్రత్త చెప్పడం సామాజిక బాధ్యత అనే సందర్భాన్ని ప్రతి ఒక్కరూ మర్చిపోయిన రీతిలో వ్యవహరిస్తున్నారు.

ఇప్పటికైనా వృద్ధప్యం కలిగిన వారు అనాధలా జీవిస్తుంటే వారిపట్ల సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరు కలిగి ఉండాలి. నేటి ఆయన పరిస్థితి రేపు ప్రతి ఒక్కరికి వస్తుందన్న నిజాన్ని గుర్తించి మసులుకోవాలి. ఆయనకు ఎవరైనా ఉన్నారా? లేరా? అన్న సందర్భాన్ని ఆరా తీసి, ఆయనకు ప్రభుత్వం కల్పిస్తున్న పెన్షన్ అందేలా చూసి, అభివృద్ధికి జీవనోపాధితో పాటు రక్షణ కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని నగరవాసులు కోరుతున్నారు.

# సత్తుపల్లిలో ట్రాఫిక్ నిబంధనలు యదేచ్చగా ఉల్లంఘన





**సత్తుపల్లి/ఏప్రిల్22(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి పట్టణంలో రద్దీగా ఉండే సుభాష్ చంద్రబోస్ రింగ్ సెంటర్లో, పాత సెంటర్ కాకర్లపల్లీ రోడ్డు జంక్షన్ లలో వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను గాలికి వదిలేశారు. రెడ్ సిగ్నల్ వెలుగుతున్న ద్విచక్ర వాహనాలు, ఆటోలు, లారీలు అదేమీ పట్టకుండా దూసుకెళ్తున్నాయి. దీంతో ఆర్టీసీ బస్టాండ్ కు అటు రైతు బజార్ కు నడిచి వెళ్లే పాదాచారులు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. ఇక్కడ పరిస్థితి ఎలా ఉందంటే ఒకవేళ నిబంధనలు పాటిస్తే ప్రాణాలు పోతాయేమో అని అభద్రతాభావం లోకి పూర్తిగా ప్రజల ఆలోచన మారకముందే పోలీసు అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా మరికొంతమంది వాహనదారులు టూవీలర్ మీద ముగ్గురేసి ప్రయాణం చేస్తూ ట్రాఫిక్ నిబంధనలను గాలికి వదిలేస్తూ దూసుకెళ్తున్నారు. ఇక కుర్ర కారు జోరు చెప్పే పని లేదు రెడ్ సిగ్నల్ ఏ సిగ్నల్ అయినా మాకు వర్తించదు అన్న లెవెల్ లో బళ్ళు నడుపుతున్నారు. ఈ విధానం చూసి మరి కొంతమంది రోడ్డు దాటాలంటేనే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బ్రతుకు జీవుడా అంటూ రోడ్డు క్రాస్ చేసే పరిస్థితి వచ్చింది. మరి కొంతమంది యదేచ్చగా రద్దీ గా ఉండే రోడ్ల మీదే కార్లను వాహనాలను లారీలను పార్కు చేసి షాపింగ్ కి, ఇతర పనుల నిమిత్తం వెళ్తున్నారు. దీనివలన ట్రాఫిక్ జామ్ అవుతుంది. రోడ్లమీద అడ్డదిడ్డంగా వాహనాలు నిలిపే వారి పైన ట్రాఫిక్ నిబంధనలను పాటించని వారి పైన పోలీస్ వారు తగు చర్యలు తీసుకోవాలని వాహన దారులు ట్రాఫిక్ రూల్స్ పాటించేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో

## స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన హనుమాన్ స్వాములు

### -ఆలయ ప్రాంగణంలో హనుమాన్ స్వామి కి పంచామృత అభిషేకం చందన పూజ




**గణపవరం/ఏప్రిల్22(జర్నలిస్ట్ వార్త):** గణపురం మండల కేంద్రంలోని శ్రీ ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో మంగళవారం ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ మండల కేంద్రానికి చెందిన హనుమాన్ మాల స్వాములు ఆలయంలో హనుమంతునికి ప్రత్యేకంగా పంచామృత అభిషేకము చందనం పూజ రకరకాల పూలు పండ్లతో స్వామివారికి పూజా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాల ధారణ స్వాములు కోయిల,కార్తీక్. జాటోత్ మహేష్.చెలమల్ల ప్రవీణ్ కుమార్ బూర తిరుపతి. సిరంగి వెంకటేష్. వడ్ల శివ. వడ్ల శ్రీకాంత్. మద్దెల అజిత్.డ్యాగల వెంకటేష్. ఆలయ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి ప్రభుత్వ యుపిఎస్ స్కూల్ ఘనంగా వార్షికోత్సవ వేడుకలు మట్టా దయానంద్.




**సత్తుపల్లి/ఏప్రిల్22(జర్నలిస్ట్ వార్త):**యుపిఎస్ స్కూల్ పాత సెంటర్ పీఎం శ్రీ ఎంపీపీస్ సత్తుపల్లి ఆన్యువల్ డే సెలెబ్రేషన్స్ కార్యక్రమం మంగళవారం నిర్వహించగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్.. డాక్టర్ మట్టా దయానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి నిధులు కేటాయిచటం జరిగింది అని ఆ నిధులు ద్వారా విద్యార్థిని, విద్యార్థుల కు ఉపయోగకరమైన పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలు చెప్పట్టాలి అని ప్రధానోపాధ్యాయులు ను ఉపాధ్యాయులను కోరారు.చిన్నారులు మంచిగా చదుకోవాలి అని, రేపటి మీ బంగారు భవిష్యత్ ఈనాటి చదువుతోనే ఆధారపడివుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎంఇఓ. ఎన్ రాజేశ్వరరావు, పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు మరియు సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, కమల్ పాషా, షరీఫ్ పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టపడి చదవాలి

## పాఠశాల వార్షికోత్సవంలో ఎమ్మెల్యే జీఎస్సార్





**గణపురం/ఏప్రిల్22(జర్నలిస్ట్ వార్త):** విద్యార్థులు ఇష్టపడి చదవాలని ఎమ్మెల్యే జీఎస్సార్ అన్నారు.
మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల, గణపురం మండలంకేంద్రంలోని మోడల్ స్కూల్ ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన పాఠశాలల వార్షికోత్సవ వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యేగండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముందుగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు.విద్యార్థుల నృత్యాలు, కోలాటాలు చాలా ఆకర్షించాయి. ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ ఏడాది పాఠశాలల్లో నిర్వహించే వార్షికోత్సవాలు బడి పట్ల విద్యార్థుల్లో నమ్మకం, విశ్వాసాన్ని నింపుతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రులతోడ్పాటు ఉంటే అద్భుతాలను సృష్టిస్తారన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు ప్రతీ రోజు కొంత సమయం కేటాయించి, వారితో విద్యాపరమైన సామాజిక అంశాలపై చర్చించడం ద్వారా వారిలో భయం పోతోందన్నారు.చదవుతో పాటు ఆటపాటలు కూడా చాలా అవసరం అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు. ప్రతి విద్యార్థి తమ లక్ష్యాలను ఎంచుకొని ఉన్నతమైన స్థానంలో ఉండాలని కోరారు.విద్యార్థుల కళా ప్రదర్శన అద్భుతంగా ఉందని అన్నారు.చెల్పూర్ పాఠశాలలో వాష్ రూమ్స్ మరియు పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తాను అన్నారు.పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు టెంకాయ కొట్టి ఇట్టి నిర్మాణ పనులను ప్రారంభించాలని చెప్పారు. ఘనపూర్ మండలం మోడల్ పాఠశాలలో డైనింగ్ హాల్, సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం పోటీ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉపాధ్యాయులను శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి , జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ , మండల ఎంపిడిఓ గారు ,ఉపాధ్యాయులు , విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చరిత ను పరామర్శించిన డి సి హెచ్ యస్ కెసగాని రాజశేఖర్ గౌడ్



**ఖమ్మం/ఏప్రిల్22(జర్నలిస్ట్ వార్త):**ఇటీవల అనారోగ్యానికి గురై ఖమ్మంలోని జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న వైరా మండలం ఖనాపురం గ్రామానికి చెందిన బాలిక మడుపల్లి చరితను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయ అధికారి కేసగాని రాజశేఖర్ గౌడ్ మంగళవారం పరామర్శించారు.ప్రాణాపాయ స్థితిలో తమ బాలిక పరిస్థితిని అర్థం చేసుకొని సకాలంలో స్పందించి తమ కుమార్తేను ప్రాణాపాయం నుండి కాపాడిన ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది కి,డా.రాజశేఖర్ గౌడ్ కు బాలిక తల్లి తండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈడా వెంకట్రావు,కెసగాని నరసింహరావు,కుక్కల నాగేశ్వరరావు గౌడ్,నరేష్ తదితరులున్నారు.

# దళితుడి భూమిని ఆక్రమించుకొని పట్టా చేసుకున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

## -ఎమ్మార్పీఎస్ ఎంఎస్ పి వరంగల్ జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ మాదిగ.



**చెన్నారావుపేట/ఏప్రిల్22(జర్నలిస్ట్ వార్త):** దళితుడి భూమిని ఆక్రమించుకొని పట్టా చేసుకున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా ఇన్చార్జి, ఎంఎస్ పి రాష్ట్ర నేత, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు బిర్రు మహేందర్ మాదిగ అన్నారు. మండలంలోని పాపయ్యపేట గ్రామ శివారులో దళిత కుటుంబానికి చెందిన కొమ్ము ఎల్లయ్య తన భూమి ఆక్రమణకు గురైన విషయంపై ఎమ్మార్పీఎస్ నాయకులను ఆశ్రయించగా ఆక్రమణకు గురైన భూమి వద్దకు ఎమ్మార్పీఎస్ బృందం సభ్యులు మంగళవారం పరిశీలించారు. ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ ఆధ్వర్యంలో పర్యవేక్షించిన అనంతరం ఆయన మాట్లాడారు. గత 50 సంవత్సరాల క్రితం సర్వేనెంబర్ 133/91 లో గల ప్రభుత్వ భూమి 3 ఎకరాల వ్యవసాయ భూమిని కొమ్ము ఎల్లయ్యకు ప్రభుత్వం నిరుపేద కుటుంబంగా గుర్తించి అసైన్డ్ భూమిని ఇవ్వడం జరిగింది.ఆ భూమిలో ఎల్లయ్య తండ్రి అయిలయ్య సేద్యం చేసుకుంటూ ఉండేవాడు. ఆయన తదనంతరం అతని కుమారుడు ఎల్లయ్య కూడా సేద్యం చేసేవాడు. గ్రామంలో ఆర్థిక సమస్యల రీత్యా పక్కనే ఉన్న నెక్కొండ గ్రామంలో కిరాయికి ఉండుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తూ సేద్యం చేసేవాడు.ఆ తరువాత ఆర్థిక సమస్యలు తలెత్తడం వల్ల భూమిపై వ్యవసాయ పెట్టుబడి పెట్టలేకపోయాడు. తద్వారా భూమి సాగు చేయలేకపోయాడు. ఇట్టి భూమి పక్కన ఉన్న భూమి యజమాని అదే గ్రామానికి చెందిన బిల్లా ఇంద్రసేనారెడ్డి అనే వ్యక్తి అతని ఆర్థిక స్థితి గతులను అతని నిరక్షరాస్యతను ఆసరా చేసుకొని పక్కనే ఉన్న భూమిని చూపుతూ అధికారులను తప్పు దోవ పట్టించి ఇట్టి భూమిని ఆక్రమించుకొని అక్రమంగా పట్టా చేసుకున్నట్లు తెలిపారు. ఈ విషయంపై ప్రభుత్వ రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి బాధితుడికి న్యాయం చేయాలని లేని యెడల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు తడుగుల విజయ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరేపెల్లి బాబు మాదిగ, రాష్ట్ర నాయకులు మైసీ శోభన్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు గోలి సుధాకర్ మాదిగ, అల్వాల రాజు, అల్వాల శేఖర్, చిలపాక బాబు, చిలపాక శ్రీకాంత్, నేలమారి నాగరాజు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# సువార్తతో శుభాశీస్సులు

## -నేటి నుండి సువార్త ఉజ్జీవ మహాసభలు




**తల్లాడ/ ఏప్రిల్22(జర్నలిస్ట్ వార్త):** సకలజనుల క్షేమం,అభివృద్ధి,ఆరోగ్యం అందించేందుకు యేసుక్రీస్తు శిలువ యాగం భరించారని, బైబిల్ లోని సువార్తను ప్రతి ఒక్కరి మనసుకు చేరేలా నేడు నేడు కుర్నవల్లి గ్రామంలోని మహా ఘనుడు ప్రార్థన మందిర ఆవరణంలో మహాగణుడు అపోస్తులిక్ మినిస్ట్రీస్ ద్వారా యేసుక్రీస్తు సువార్త ఉజ్జీవ మహాసభలను జీసస్ పాస్టర్ ఫెలోషిఫ్ ప్యూనిటీ పాస్టర్ సహకారంతో నిర్వహిస్తున్నామని ఆ సంఘ కన్వీనర్ పాస్టర్ కే కృపానందం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుర్నవల్లి గ్రామంలోని ఐఓబి బ్యాంక్ ఎదురుగా ఉన్న మహాగనుడు ప్రార్థన మందిరావరణంలో నేడు, రేపు జరిగే సువార్త ఉజ్జీవ మహాసభలకు మార్కాపురం ప్రాంతం నుండి హల్లెలూయ మినిస్ట్రీస్ చెందిన అపో:మంచ ఏలియా, కంచికచర్ల ప్రాంతం నుండి హార్మోన్ మినిస్ట్రీస్ ద్వారా బ్రదర్ విజయ్ కుమార్లు ప్రత్యేక ఉపదేశకులుగా వచ్చి సువార్తను ప్రకటిస్తారని ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల మండలాల నుంచి కూడా ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని ఆత్మీయ అలంకారంతోనే ప్రతి ఒక్కరు పరలోక రాజ్యంలోకి ప్రవేశించాలని ఆయన కోరారు. లోక రక్షకుడైన యేసు మార్గాన్ని అందరూ అనుసరించాలని ఆయన పిలుపునిచ్చారు.

# మోడీ ప్రభుత్వ అమెరికన్ సామ్రాజ్యవాద అనుకూల విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

## - గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు




**వరంగల్/ఏప్రిల్ 22(జర్నలిస్ట్ వార్త):** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రపంచ ఆధిపత్యం కోసం అమెరికా అధ్యక్షులు ట్రంప్ చేస్తున్న సామ్రాజ్యవాద దురహంకార విధానాలకు మద్దతు ఇస్తూ, భారత దేశ ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నదని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు విమర్శించారు. మంగళవారం రష్యా సోషలిస్టు విప్లవ నిర్మాత కామ్రేడ్ లెనిన్ 155వ, జయంతి, సిపిఐ ఎంఎల్ పార్టీ 56వ, ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఖిలా వరంగల్, పడమర కోటలో న్యూ డెమోక్రసీ నాయకులు కామ్రేడ్ బండి కోటేశ్వరరావు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా న్యూ డెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి వచ్చిన అమెరికా ఉపాధ్యక్షులు వ్యాన్స్ తో మోడీ దేశానికి నష్టకరమైన రక్షణ ఇంధన, స్వేచ్ఛ వాణిజ్యం పేరుతో వ్యవసాయం పాడి పరిశ్రమ తదితర రంగాలలో అవమానకరమైన ఒప్పందాలు చేసుకునే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. అమెరికాలో చదువుకుంటున్న భారతీయ విద్యార్థుల జీవితాలతో దురంకారంగా ట్రంప్ చెలగాటమాడుతుంటే, ఇక్కడ మోడీ జె.డి వ్యాన్స్ పిల్లలతో ఆటలాడుకుంటున్నాడని ఆయన ఎద్దేవా చేశారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను బడా కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తున్నాడని అన్నారు. మధ్యభాగంలో ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసి జాతి ప్రజలపై మారణకాండ కొనసాగిస్తున్నాడని తెలిపారు. కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా, వివిధ వర్గాల ప్రజలు చేస్తున్న పోరాటాల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

### బహుజనుల హిందూ మతోన్మాద దాడులు పెరుగుతున్నాయి

దేశవ్యాప్తంగా దళిత ఆదివాసీ బహుజనులపై హిందూ మతోన్మాద దాడులు పెరుగుతున్నాయని పి.డి.ఎస్.యు రాష్ట్ర పూర్వ ఉపాధ్యక్షులు తీగల జీవన్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం మనువాద విధానాలు అనుసరిస్తూ, రాజ్యాంగంలో పేర్కొన్న హక్కులను హరించేస్తుందని ఆయన విమర్శించారు. ఈ సమయంలో విప్లవ పార్టీల ఐక్యత ఆవశ్యకత ఏర్పడిందని ఆయన తెలియజేశారు.

### కామ్రేడ్ లెనిన్ చేసిన పోరాటాలు, విజయాలను అధ్యయనం చేయాలి

రష్యా సోషలిస్టు నిర్మాత కామ్రేడ్ లెనిన్ చేసిన పోరాటాలను విజయాలను అధ్యయనం చేయాలని పి.డి.ఎస్.యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ అన్నారు. దేశంలో కూడా నూతన ప్రజా స్వామిక విజయవంతం కోసం జరుగు పోరాటాలలో విద్యార్థులు పాల్గొనవలసిందిగా కోరారు.
ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు భైరబోయిన ఐలయ్య, పివైఎల్ జిల్లా నాయకులు గంద్రతి హరిబాబు, పి.డి.ఎస్.యు జిల్లా నాయకులు రాజేష్, ఐఎఫ్టియు నాయకులు గద్దల ప్రభాకర్ ఎండి ఖాన్, పాలకుర్తి సత్యనారాయణ, ఇనుముల కృష్ణ, సుద్దాల వీరన్న, బండి రవి, మన్నే కరుణకర్, ఐత యాకయ్య, రాతిపెల్లి కృష్ణ, ఎండి అక్బర్, పుప్పాల రవి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో కస్తూర్బా విద్యార్థినీల ప్రభంజనం

## -అభినందించిన కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి







**చెన్నారావుపేట/ఏప్రిల్22(జర్నలిస్ట్ వార్త):** ఇంటర్ ఫలితాలలో చెన్నారావుపేట కస్తూర్బా విద్యార్థినిలు ప్రభంజనం సృష్టించారు. ఎంపిహెచ్ డబ్ల్యు, సిఈసి రెండు విభాగాలలో కలిపి 92 శాతం విద్యార్థినిలు ఉత్తీర్ణత సాధించినట్లు కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి మంగళవారం తెలిపారు. ఎంపీహెచ్ డబ్ల్యూ విభాగంలో మొదటి సంవత్సరంలో 495/500 మార్కులు సాధించి పి. ఐశ్వర్య జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. 478/500 మార్కులతో బి. మహేశ్వరి రెండవ స్థానాన్ని సాధించింది. ఎం పి హెచ్ డబ్ల్యు రెండవ సంవత్సరంలో 979/1000 మార్కులతో టి. వైష్ణవి జిల్లా ప్రథమస్థానం సాధించడం జరిగింది. సీఈసీ రెండవ సంవత్సరంలో 864/1000 మార్కులతో ఎన్. జలజ కళాశాలలో ప్రథమ స్థానం, సిఈసి ప్రథమ సంవత్సరంలో ఏ. నిఖిత 374/500 మార్కులతో కళాశాలలో ప్రథమ స్థానం సాధించింది. ఇంటర్ ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీలు సుజాత, మౌనిక, ఉమ, కవిత, సరిత, భార్గవి, అనిత తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

## -అభినందించిన ప్రిన్సిపాల్ జ్యోతి







**చెన్నారావుపేట/ఏప్రిల్22(జర్నలిస్ట్ వార్త)** :ఇంటర్ ఫలితాలలో అమీనాబాద్ మోడల్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి మంగళవారం తెలిపారు. గురిజాల గ్రామానికి చెందిన పెండ్యాల అక్షయ బైపిసి సెకండియర్ విభాగంలో 1000 మార్కులకు గాను 970 మార్కులు సాధించింది. మంచిక లక్ష్మీ ప్రసన్న 861 మార్కులు, ఎంపీసీ సెకండ్ ఇయర్ విభాగంలో వేమునూరి కీర్తన (జల్లి గ్రామం) 1000 మార్కులకు గాను 967 మార్కులు, బొల్లోజు రిషిత(తిమ్మరాయిని పహాడ్)927 మార్కులు,సీఈసి సెకండియర్ విభాగంలో కొంకాల సౌమ్య ( జల్లి గ్రామం) 837 మార్కులు, బాదావత్ మమత(సాదిరెడ్డిపల్లి) 699 మార్కులు, ఎంపీసీ ఫస్ట్ ఇయర్ విభాగంలో గంధం హాసిని 452/470 (జల్లి గ్రామం), యుద్ధమారి అంజని బైపిసి ఫస్టియర్ విభాగంలో 412/440 మార్కులు, జన్మ పూజిత ఫస్ట్ ఇయర్ విభాగంలో 399/500 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయులు అభినందించారు.

# నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్విని చేసుకోవాలి

## - భూపాలపల్లి డిఎస్పి ఏ. సంపత్ రావు




**భూపాలపల్లి/ఏప్రిల్22(జర్నలిస్ట్ వార్త):** నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్విని చేసుకోవాలని భూపాలపల్లి డి.ఎస్.పి ఏ. సంపత్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోటాస్క్ సంస్థ నిర్వహిస్తున్న జాబ్ మేళా లో పలు ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నట్లు తెలిపారు. విద్యార్హతలు ప్రకారం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. క్యూ ఆర్ కోడ్ లో రిజిస్ట్రేషన్ చేయించుకొని వారు 27వ తేదీన నిర్వహించే జాబ్ మేళా స్టాళ్లలో నమోదు చేసుకోవాలని తెలిపారు. భూపాలపల్లి సబ్ డివిజన్ పరిధిలోని నిరుద్యోగ యువతి, యువకులు చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఈ జాబ్ మేళాలో ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవాలని పేర్కొన్నారు.

# దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు అవసరం




**నర్సంపేట/ఏప్రిల్22(జర్నలిస్ట్ వార్త):** వేసవి కాలంలో ఎండల తీవ్రత నేపథ్యంలో ప్రజలు,బాటసారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని గ్రామ పంచాయితీ కార్యదర్శి శ్రావణకుమారి అన్నారు. నర్సంపేట మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామంలో మంగళవారం దుర్గా ఫర్టిలైజర్స్ యజమాని వరంగంటి ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేయగా పంచాయితీ కార్యదర్శి శ్రావణకుమారి దాత ప్రవీణ్ రెడ్డితో కలిసి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ అవసరానికి అనుగుణంగా నీటిని వృదా చేయకుండా వాడుకోవాలని సూచించారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటుకు దుర్గా ఫర్టిలైజర్స్ యజమాని సహకరించడం అభినందనీయం అని పేర్కొన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ప్రజలు,బాటసారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు,మాజీ వార్డు సభ్యులు ఉప్పుల రాజు,గ్రామస్తులు భాసబోయిన రాజు,బయ్య నవీన్,రాజు,సయ్యద్ అజార్,ఉప్పుల రవి,శ్రీనివాస్, తిరుపతి రెడ్డి గ్రామ పంచాయితీ సిబ్బంది సుధాకర్,సురేందర్,ఎల్లయ్య,మహిళలు పాల్గొన్నారు.

# మానవ మనుగడకు భూమియే జీవనాధారం

## -పర్యావరణ వేత రాజశేఖర్



**నర్సంపేట/ఏప్రిల్22(జర్నలిస్ట్ వార్త):** మానవ మనుగడకు భూమియే జీవనాధారం మని పర్యావరణ వేత రాజశేఖర్ అన్నారు. మంగళవారం రాజుపేట గ్రామం లోని బాయ్స్ హైస్కూల్లో ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మంగ్యా నాయక్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పర్యావరణవేత్త ఉత్తమ సామాజిక సేవ అవార్డు గ్రహీత ఎర్రబోయిన రాజశేఖర్, హెడ్మాస్టర్ మంగ్య నాయక్ మాట్లాడుతూ సమస్త జీవకోటి భారాన్ని మోసేది భూమి అనేది మనకు తెలిసిందే అని అన్నారు భూమిని రక్షించడానికి మనం తీసుకోవాల్సిన చర్యల్లో భాగంగా పెరుగుతున్న భూతాపం, మానవ మనుగడ, పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని నివారించడానికి భూమిపై నివాసం ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న సమస్త మానవాళికి భూమిని రక్షించవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు భూమిపై ఎండ తీవ్రత పడకుండా ఉండటానికి మొక్కలు నాటడం కాలుష్యాన్ని నియంత్రించడం, ప్లాస్టిక్ ను అరికట్టి మానవ మనుగడకు ఎలాంటి ముప్పు ఉండకుండా ప్రతి ఒక్కరూ భాధ్యత తో చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు సమ్మెట సురేష్,భిక్షపతి,నళిని,వీరన్న.సురేందర్, స్వయం కృషి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థుల ఫలితాలు

## -విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్ మాధవరెడ్డి



నర్సంపేట/ఏప్రిల్22(జర్నలిస్టు వార్త): ఇంటర్ ఫలితాలలో కాకతీయ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులను సాధించారు. ఎంపీసీ విభాగంలో కే బిందు. 985, ప్రథమ సంవత్సర విభాగంలో సి చ్.దివ్య ప్రసన్న 463, ఎండీ షాజియా 461, ఎండీ సమ్రీన్ 461,%దీూజ% విభాగంలో ద్వితీయ సంవత్సరం విభాగంలో జి.గంగోత్రి 977,ప్రథమ సంవత్సర విభాగంలో జె శివాని 424 సాధించారు. వీరిని కళాశాల డైరెక్టర్ గోగుల ప్రభాకర్ రెడ్డి.ప్రిన్సిపాల్ మాధవరెడ్డి. ఏ.వో వీరారెడ్డి. అధ్యాపక బృందం అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ గొగుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అధిక మార్కులు సాధించిన విద్యార్థినులను ప్రశంసిస్తూ అలాగే 91% ఉత్తిర్ణత సాధించినందుకు అధ్యాపకులను అభినందించారు.

# ఇంటర్ ఫలితాలలో సత్తుపల్లి శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల ర్యాంకుల ప్రభంజనం







**సత్తుపల్లి/ఏప్రిల్22(జర్నలిస్ట్ వార్త):** వెలువడిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో సత్తుపల్లి శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల ఎంపీసీ లో ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ లో టౌన్ ఫస్ట్ సాధించింది. అదేవిధంగా సీఈసీ లో టౌన్ ఫస్ట్ గాయత్రి కాలేజీ దే, ఎంపీసీ సెకండ్ ఇయర్ లో ఎం కార్తీక 994/1000, ఎస్కె.సమీరా 994/1000 మార్కులు, ఫస్ట్ ఇయర్ ఎంపీసీ లో బి.చంద్రిక భాయి 466/470, జి పూజ్యశ్రీత 465/470 టౌన్ సెకండ్, సీఈసీ లో లక్ష్మీనారాయణ 962/1000 మార్కులతో టౌన్ ఫస్ట్ సాదించారు. అత్యధిక ఫస్ట్ క్లాస్ మార్కులతో అగ్రభాగాన మా కాలేజీ ఉండటం సంతోషం గా ఉందని, ఇంతటి విజయానికి కారణం అయిన విద్యార్థులకి మరియు అధ్యాపకుల కి కాలేజీ యాజమాన్యం ప్రత్యేక అభినందనలు తెలిపారు. క్రమశిక్షణ కి మారు పేరు మా గాయత్రి కాలేజీ అన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల ను ప్రిన్సిపాల్ సుబ్బారావు మరియు అధ్యాపకులు అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

- బోధించే ఉపాధ్యాయులు అనుభవజ్ఞులు - ప్రభుత్వ పాఠశాలలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది - అంచలంచలుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి
- ప్రైవేటు పాఠశాలలు ఆశ్రయించి నష్టపోకండి - ప్రభుత్వ పాఠశాలకు తమ పిల్లలను పంపించండి - తల్లిదండ్రులకు ఉపాధ్యాయుల విజ్ఞప్తి






**వర్ధన్నపేట/ఏప్రిల్ 22(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని వర్ధన్నపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బ్యూలా బెట్రిస్ అన్నారు. మంగళవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఉపాధ్యాయ బృందంతో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో బోధించే విద్యా విధానాన్ని తల్లిదండ్రులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్ధన్నపేట ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ పద్ధతిలో క్లాసులు బోధించడం జరుగుతుందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ అనుభవజ్ఞులైన వారే విద్యను బోధిస్తున్నారు. ఇటీవల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టాయని వివరించారు. పీఎం శ్రీ సెలక్షన్ ద్వారా పాఠశాలలను ఎంపిక చేసుకుని నూతన విద్యా విధానానికి శ్రీకారం చుట్టాయని అన్నారు. ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించి, అంచలంచెలుగా పాఠశాలలను అభివృద్ధి పథంలోకి తీసుకు వెళుతున్నట్లు తెలిపారు. గతంలో కంటే ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. ఇలాంటి సౌకర్యాలను విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అందిపుచ్చుకోవాలి సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా నాణ్యమైన విద్య, ఆట, పాటలతో విద్యార్థులకు అనుభవం కలిగిన ఉపాధ్యాయుల చేత విద్యను అందించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు కార్పొరేట్ మోజులో పడి ఆకర్షితులు కావొద్దు అన్నారు. ఉచితంగా నాణ్యమైన విద్యను అందిస్తున్న కారణంగా ప్రభుత్వ విద్యను విస్మరించొద్దన్నారు. లక్షల రూపాయలు ప్రైవేట్ విద్యాసంస్థలకు ఖర్చు చేసి ఆర్థికంగా చితికిపోవద్దని సూచించారు. కార్పొరేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ బడిలోనే ఇంగ్లీష్ మీడియం విద్యను బోధిస్తున్నామని తెలిపారు. ఎంతగానో శ్రమించి కూడబెట్టిన సొత్తును ప్రైవేటు చదువుల పేరిట ఖర్చు చేయవద్దన్నారు. ప్రభుత్వ బడిలో నాణ్యమైన విద్యా బోధన అందిస్తున్నప్పుడు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించమంటూ పట్టణ కేంద్రంలోని విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి. రాజకుమారి, ఎం అనిత, ఎండి రహీం, జి. సురేష్, గాయల. సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి.





**ధర్మసాగర్/ఏప్రిల్22(జర్నలిస్ట్ వార్త)** రైతు సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో ఐ.కే.పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు అతి ముఖ్యమైన పథకాల ద్వారా రైతులకు, పేద ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని వివరించారు. అవి సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి మద్దతు ధరతో పాటు క్వింటాకు 500బోనస్, రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాలు అని అన్నారు. 25లక్షల మంది రైతులకు ఒక ఏడాదిలోనే 21వేల కోట్ల రుణ మాఫీ చేయడంతో పాటు ఉచిత కరెంట్, రైతు భరోసా, 500బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు. అందుకోసమే రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహిస్తుందని అన్నారు. దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కొని మళ్ళీ మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందువలన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. తేమ 17శాతం ఉండాలని, బస్తా 41కేజీలు మాత్రమే తూకం వేయాలని ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలని, దళారుల వద్దకు వెళ్లి నష్టపోవద్దని సూచించారు. ఇంత గొప్ప ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై మీ అందరి ఆశీస్సులు, దీవెనలు ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్, సదానందం ఎంపిడివో, అనిల్ కుమార్ వ్యవసాయ శాఖ అధికారులు, మహిళా సంఘాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే



**హనుమకొండ/ఏప్రిల్ 22(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ పాత బస్ డిపో చర్చి కాంపౌండ్ లోని సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్లో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను అట్టహాసంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ గోపు మధ్యాస్ రెడ్డి తెలిపారు. నర్సరీ నుండి సెకండ్ క్లాస్ విద్యార్థులు గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా విద్యార్థులు పట్టాలు, మెడల్స్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో సంతోషంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలను వీక్షించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గోపు మధ్యాస్ రెడ్డి మాట్లాడుతూ నర్సరీ నుండి రెండవ తరగతి వరకు అకాడమిక్ విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో పాటు వివిధ టాలెంట్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో 800 మంది తల్లిదండ్రులు, 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఒలంపియాడ్ ,కాంపిటేటివ్ పరీక్షలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ గోపు సునీతా రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టం.

## రైతులకు మెరుగైన సేవలు అందించే విధంగా రెవెన్యూ సిబ్బంది పని చేయాలి. -ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**ధర్మసాగర్/ఏప్రిల్22(జర్నలిస్ట్ వార్త):** ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టం.రైతులకు మెరుగైన సేవలు అందించే విధంగా రెవెన్యూ సిబ్బంది పని చేయాలని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో భూభారతి పై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి విచ్చేసి మాట్లాడుతూ భూ రికార్డులలో తప్పులను సరిదిద్దడానికి, రైతులకు మెరుగైన సేవలు అదించడానికి భూ భారతి - 2025 ఆర్ఓఆర్ చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకురావడం జరిగిందని అన్నారు అదన కలెక్టర్ వెంకట్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని అంశాలను అధికారులు రైతులకు వివరించారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టం అని అన్నారు. భూ సమస్యలను పరిష్కరించడానికి ఎప్పటికప్పుడు కొత్త చట్టలను రూపొందించుకుంటున్నామని తెలిపారు. ఆర్ఓఆర్, 1బీ, ధరణి, ఇప్పుడు భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. భూ భారతి ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడానికి, భూ రికార్డులలో జరిగిన తప్పులను సవరించడానికి అవకాశం లభించిదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10లక్షల సాదా బైనామా దరఖాస్తులను పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా మార్గం సుగమం అయిందని తెలిపారు. అలాగే పార్ట్ బీ ద్వారా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల సమస్యల పరిష్కారానికి అవకాశం లభిస్తుందని అన్నారు. గతంలో జరిగిన పొరపాట్లను దృష్టిలో పెట్టుకొని భూభారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం జరగాలంటే ఆన్లైన్ మానిటరింగ్ ఉండాలని సూచించారు. రైతులు ఆన్లైన్లోనే దరఖాస్తు చేసుకోవాలి ఆన్ లైన్ లోనే స్లాట్ బుక్ చేసుకునే వెసులుబాటు ఉండే విధంగా ఆన్లైన్ మానిటరింగ్ సిస్టంను రూపొందించాలని కోరారు వ్యక్తిగతంగా తప్పులు చేయడానికి అవకాశం లేకుండా వ్యవస్థను అవినీతి రహితంగా మార్చినప్పుడే ప్రజలకు మేలు జరుగుతుందని వెల్లడించారు. రైతులతో పాటు అధికారులకు ఒరియేంటేషన్ క్లాసులు నిర్వహించాలని తెలిపారు. రైతుల సమస్యలు పరిష్కరించడానికి, రైతులకు మెరుగైన సేవలు అందించే విధంగా రెవెన్యూ సిబ్బంది పనితీరు ఉండాలని ఆ దిశగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, సదానందం ఎంపీడీవో అనిల్ రెవెన్యూ శాఖ అధికారులు, రైతులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# బరితెగించిన ఓ విద్యార్థిని

## టీచర్‌ను చెప్పుతో కొట్టిన వైనం



విశాఖపట్నం,ఏప్రిల్ 22(జర్నలిస్ట్ వార్త): కాలేజీ సమయంలో సెల్ ఫోన్‌ను వాడొద్దని లాగేసుకున్న లెక్చరర్‌ను ఓ విద్యార్థిని చెప్పుతో కొట్టింది. తన ఫోన్ లాగేసుకోవడానికి నువ్వెవరని అంటూ ఎదురుదాడి చేసింది. ఈ ఘటన భీమిలి పట్టణంలోని రఘు కాలేజీ జరిగింది. కాలేజీలో మొబైల్ ఫోన్లు విపరీతంగా వాడటం.. రీల్స్ చేస్తూ చదువులు అటకెక్కుతున్నాయి. ఈ క్రమంలోనే ఓ ఉపాధ్యాయురాలు.. విద్యార్థులను తీవ్రంగా మందలించింది. అయినా పిల్లల్లో మార్పు రాకపోవటంతో.. ఓ విద్యార్థిని సెల్ ఫోన్‌ను తీసుకున్నది. కాలేజీ అన్నాక కొన్ని కట్టుబాట్లు-.. కొంత క్రమ శిక్షణ అవసరం కదా.. ఆ ఉద్దేశంతోనే ఆ విద్యార్థిని మొబైల్ ఫోన్ తీసుకున్నది. ఈ విషయాన్ని ఓ విద్యార్థి చాలా చాలా సీరియస్‌గా తీసుకున్నది. క్లాస్ అయిపోయిన తర్వాత కాలేజీ క్యాంపస్ లోనే ఉన్న టీచర్ దగ్గరకు ఆవేశంగా వచ్చిన ఆ విద్యార్థిని.. నా మొబైల్ ఫోన్ ఇవ్వు అంటూ దబాయించింది. ఈ విషయంపైనే ఆ టీచర్ ఏదో చెప్పబోతుంటే.. తన కాలి చెప్పు తీసి బెదిరించింది.. అంతటితో ఆగలేదు.. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా తన చెప్పుతో.. ఆ టీచర్ చెంప పగలగొట్టింది.. నువ్వు ఎవరు నా ఫోన్ తీసుకోవటానికి.. మా వాళ్లను ఎందుకు తిడుతున్నావ్ అంటూ గట్టిగట్టిగా అరుస్తూ టీచర్ ను చెప్పుతో కొట్టింది. ఈ విషయాన్ని గమనించిన చుట్టు-పక్కల ఉన్న టీచర్స్ ఆ అమ్మాయిని పట్టుకుని పక్కకు తీసుకెళ్లారు. టీచర్ అంటే భయం లేదు.. భక్తి అంతకన్నా లేదని తేలింది.



# హసన్‌పర్తి క్రాస్ రోడ్డును పరిశీలించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే, వరంగల్ కుడా ఛైర్మన్





**వరంగల్/ఏప్రిల్ 22(జర్నలిస్ట్ వార్త):** హసన్‌పర్తి మండల ఎమ్మార్వో ఆఫీస్ క్రాస్ రోడ్డు నుంచి ఎల్లాపూర్ గ్రామం వరకు రొడ్డును మంగళవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటువైపు సింగిల్ రోడ్డు కావడం కారణంగా నిత్యం ఘోర రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇప్పటికే అనేకమంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని స్థానికుల అభ్యర్థన మేరకు సంబంధిత అధికారులతో కలిసి రోడ్డు పరిస్థితి పరిశీలించడం జరిగిందన్నారు. రోడ్డు విస్తీర్ణం చేయడానికి కావలసిన వివరాలను అధికారుల ద్వారా సేకరించి గమనించారు. అధికారులు అందించిన వివరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారు స్పందించి, రూ.2 కోట్ల నిధులు కేటాయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, నేషనల్ హైవే, పోలీస్, మున్సిపల్, ఎలక్ట్రికల్, అధికారులతో కలిసి స్వయంగా పర్యవేక్షించి అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు.

### ప్రమాదాలను నివారించేందుకు చర్యలు చేపట్టాలి

ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలని కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి సూచించారు. బారికేడ్లు, స్పీడ్ నియంత్రణ, సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని, మలుపుల వద్ద రేడియం స్టిక్కర్లతో కొత్త బోర్డులను ఏర్పాటు చేయాలని, తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ అధ్యక్షులు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ ఛైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హసన్‌పర్తి మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, అయ్యాల రాంరెడ్డి, మండల, డివిజన్ గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు వివిధ శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులోకి ఆహార పథకం

## - ప్రభుత్వం తీసుకు వచ్చిన పథకం కాదు - జీవనోపాధి కోసం కొందరు ఏర్పరచుకున్న వ్యాపారం

## - ఎంతో మందికి తక్కువ ధరకే కడుపునిండా భోజనం



**హనుమకొండ/ఏప్రిల్ 22(జర్నలిస్ట్ వార్త):**

వ్యాపారాలు ఏర్పరచుకున్నవారు ఎవరైనా సరే తమ ఖర్చులు పోనూ మిగులు ఆదాయాన్నే చూస్తుంటారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలన్న ధ్యాసే లేకుండా వ్యవహరిస్తారు. ఆహారానికి సంబంధించి ఏ వ్యాపారమైన సరే ఆదాయాన్ని పెంచుకోవాలనే అనుకుంటారు. జీవనోపాధి కరువై పల్లెల నుంచి పట్టణాల వైపు కడుపు చేత పట్టుకుని అనేకమంది కూలి పని వెతుక్కుంటూ బ్రతుకుతున్నారు. అలాంటి వారే కొందరు సరైన ఆలోచన చేసి భోజన వ్యాపారాన్ని ఏర్పరచుకున్నారు. మోసే వాళ్ళకే తెలుస్తుంది కావడి బరువు అన్న చందంగా ఆకలి బాధలు తెలిసిన నిరుపేదలు కాబట్టి, తక్కువ ధరకు నాణ్యమైన భోజన వసతిని అందుబాటులోకి తీసుకువచ్చారు. కూలి పని కోసం దాదాపు 40 శాతం మంది గ్రామీణ ప్రాంతాలకు చెందినవారు వరంగల్, హనుమకొండ నగరాల్లోనే కనిపిస్తూ ఉంటారు. పనిచేయగా వచ్చిన కూలి డబ్బుల్లో నుంచి ఖర్చుపెట్టి కడుపు నింపుకోవాలంటే కాస్త ఇబ్బంది పడతారు. వచ్చిన కూలి డబ్బులు ఇక్కడే ఖర్చు పెడితే ఎలా? ఇంటికి తీసుకు వెళ్లడానికి ఏముంటుంది? ఇలా ఆలోచిస్తూ భోజనం చేయడానికి నిరాకరిస్తూ పస్తులు ఉంటారు. అలాంటివారికి ఇబ్బంది పడే అవకాశం లేకుండా కొంతమంది పుణ్యాత్ములు భోజన వసతిని అందుబాటులోకి తీసుకువచ్చారు. కేవలం 60 రూపాయలు మాత్రమే చెల్లిస్తే చాలు. ఒక వ్యక్తికి కావలసినంతగా కడుపునిండా భోజనం పెడుతున్నారు. వ్యాపారాన్ని వ్యాపారంలా చూడకుండా, పుణ్యకార్యంలా చూస్తూ, తక్కువ ధరకే నాణ్యమైన భోజనాన్ని అందిస్తూ ఎంతోమంది నిరుపేదలను ఆదుకుంటున్నారు. దాదాపు 5 నుంచి 6 రకాల కర్రీస్ తో కడుపునిండా భోజనం పెడుతున్నారు. వరంగల్ హనుమకొండ పరిధిలో జీవనోపాధి కోసం పరితపిస్తున్న కూలీలంతా అక్కడే భోజనం చేస్తుంటారు. వారితోపాటు కొంతమంది ఆర్టీసీ కార్మికులు బస్సులు ఆపుకుని భోజనం పార్సల్ కట్టించుకుని వెళుతున్నారు. ఆటో డ్రైవర్లు, మరి కొంతమంది ఉద్యోగం లేక ఉన్నతమైన చదువులు అభ్యసించిన నిరుద్యోగులంతా అక్కడే భోజనం చేసి కడుపు నింపుకుంటున్నారు. ఇలా ఎంతోమంది అభాగ్యులకు హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్ వద్ద భోజన వసతి అందుబాటులో ఉండడం ఎంతో మేలు జరుగుతుందనే చెప్పాలి.

### గత ప్రభుత్వం ఓ ప్రయత్నమైతే చేసింది కానీ..

గత ప్రభుత్వం కూలి పని చేస్తూ, చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ బ్రతుకుతున్న వారికి 5 రూపాయలకు భోజన పథకాన్ని తీసుకువచ్చారు కానీ, ఎంతమందికి భోజనం అందించగలుగుతున్నారు? మొబైల్ వాహనం ద్వారా 5 రూపాయల భోజనం వసతి తీసుకువచ్చారు. అదికాస్త లిమిట్స్ ప్రకారమే కొంతమందికి మాత్రమే భోజన వసతిని కల్పిస్తున్నారు. ఆ తర్వాత మిగతావారంతా కమర్షియల్ హోటళ్లకు వెళ్లి భోజనం చేయాల్సి వస్తుంది. అక్కడ ఇలా 60 రూపాయలు కాదు, 100 నుంచి 120 రూపాయలు చెల్లించాల్సి వస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో అనేకమంది నిరుపేదలకు భోజన వసతి కల్పిస్తూ పబ్లిక్ గార్డెన్ వద్ద ఆసరాగా నిలుస్తున్నారు.

### మామూలుగా పథకాలు అంటే ప్రభుత్వాలే గుర్తొస్తాయి

అందుబాటులోకి ఆహార పథకం అనే పదాన్ని వాడుకలోకి తీసుకోగానే ఆహార పథకం అంటున్నారంటే ప్రభుత్వ పథకమేమో కావచ్చు అనుకుంటారు. ఇది ప్రభుత్వ కార్యక్రమం కాదు, కొంతమంది జీవనోపాధి కోసం పట్టణాలకు వలస వచ్చిన వారు సామాన్యునికి సైతం ఆహారం అందేలా, బ్రతకడానికి వచ్చిన వారు చేస్తున్న పుణ్యకార్యం మాత్రమే. నిజానికి ఎంతోమందికి ఆసరాగా నిలిచి తక్కువ ధరకు కడుపునిండా భోజనం పెడుతున్న వారిని అభినందించాల్సిందే.



# రావుబహద్దూర్‌గా సత్యదేవ్

యంగ్ హీరో సత్యదేవ్ గురించి పరిచయం అక్కర్లేదు. క్యారెక్టర్ అర్టిస్ట్‌గా ఎంట్రీ ఇచ్చి ప్రజంట్ హీరోగా మంచి మంచి కథలు ఎంచుకుంటున్నారు సత్యదేవ్. 'బ్రోచేవారెవరురా', 'ఇస్మార్ట్ శంకర్' , 'సరిలేరు నీకెవ్వరు' వంటి బ్లాక్ బస్టర్ మూవీస్‌తో గుర్తింపు పొంది.. తర్వాత 'బ్లఫ్ మాస్టర్' మూవీ తో హీరోగా మారిన సత్యదేవ్ 'ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య', మూవీ లో అద్భుతంగా పెర్ఫార్మ్ చేసి ప్రేక్షకుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. తర్వాత 'గుర్తుందా శీతాకాలం', 'తిమ్మరుసు', 'గాడ్సే' వంటి మూవీస్ లో నటించి మంచి గుర్తింపు సంపాదించుకున్నాడు. చివరగా 'జీబ్రా' మూవీతో అలరించిన సత్య ప్రజంట్ మరో ప్రాజెక్ట్ తో రాబోతున్నాడు. కేరాఫ్ కంచరపాలెం', 'ఉమామహేశ్వర ఉగ్రరూపశ్య' సినిమాతో ఆకట్టుకొన్న దర్శకుడు వెంకటేష్ మహాతో మూవీ చేస్తున్నాడు ఈ యంగ్ హీరో. అయితే తాజాగా మూవీ టీం ఈ ప్రాజెక్ట్‌కి 'రావు బహదూర్' అనే టైటిల్‌ని ఖరారు చేశారు. అయితే ఈ మూవీలో సత్యదేవ్ గెటప్, క్యారెక్టరైజేషన్ మునుపెన్నడు చూడని విధ్ధంగా విచిత్రంగా ఉంటుందని తెలుస్తోంది. దాదాపు రూ.25 కోట్లతో ఈ సినిమా రూపొందిస్తున్నారు. సత్యదేవ్‌పై ఇంత పెట్టుబడి పెట్టడం అంటే చిన్న విషయం కాదు. కథని నమ్మి నిర్మాతలు చేస్తున్న రిస్క్ అనుకోవాలి. సత్యదేవ్ టాలెంటెడ్ యాక్టర్ ఇందులో అనుమానం లేదు. తనకో కమర్షియల్ హిట్ అవసరం.. అందుకే నిర్మాత రిస్క్ చేస్తున్నట్లు-న్నారు.

# ఆస్కార్ నిబంధనల్లో మార్పులు

## ఎఐ చిత్రాలకుకూడా అవార్డుల్లో చోటు

సరికొత్త నిబంధనలతో వచ్చేయేడు ఆస్కార్ వేడుక జరగనుంది. చిత్రాల ఎంపికలోనూ మార్పులు, చేర్పులు చోటుచేసుకోబుతున్నాయి. సినీ పరిశ్రమ ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే ఆస్కార్ అవార్డుల వేడుక వివరాలు తాజాగా అకాడమీ వెల్లడించింది. 98వ ఆస్కార్ అవార్డుల వేడుక 2026 మార్చి 15న జరగనున్నట్లు తెలిపింది, అలాగే ఈసారి కొన్ని కొత్త నిబంధనలను ప్రవేశ పెట్టింది. ఆస్కార్ కోసం పోటీ పడనున్న చిత్రాల జాబితాను 2026 జనవరి 22న ప్రకటించనున్నట్లు- అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్స్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ వెల్లడించింది. కొన్ని కేటగిరీల్లో ఓటింగ్ విధానంలో మార్పులు చేసినట్లు తెలిపింది. నామినేట్ చేసిన ప్రతి చిత్రాన్ని అకాడమీ సభ్యులు కచ్చితంగా వీక్షించాలని పేర్కొంది. అలాగే అచీవ్‌మెంట్ ఇన్ కాస్టింగ్ అనే కేటగిరీని ప్రవేశపెట్టినట్లు తెలిపింది. ఈ కేటగిరీకి రెండు దశల్లో ఓటింగ్ ప్రక్రియ ఉండనున్నట్లు వెల్లడించింది. ఫైనల్ ఓటింగ్ ముందు కాస్టింగ్ డైరెక్టర్లకు కొన్ని రౌండ్ల టెస్టింగ్ ఉంటుందని వెల్లడించింది.

చిత్ర పరిశ్రమలో పెరుగుతోన్న టెక్నాలజీని దృష్టిలోపెట్టుకున్న అకాడమీ.. ఈసారి ఏఐ ఉపయోగించి తీసిన చిత్రాలను కూడా పరిగణనలోకి తీసుకోనున్నట్లు వెల్లడించింది. అయితే ఇది ఇతర చిత్రాలపై ప్రభావం చూపదని పేర్కొంది. ఏఐ చిత్రాల కంటే మామూలు వాటికే ఎక్కువ ప్రాధాన్యం ఉంటు-ందని అకాడమీ తెలిపింది. మానవ మేధస్సుకే తొలిప్రాధాన్యం ఉంటు-ందని వెల్లడించింది. లాస్ ఏంజెలెస్‌లోని డాల్బీ థియేటర్‌లో ఈ 98వ ఆస్కార్ వేడుక జరగనుంది. 2025 జనవరి నుంచి డిసెంబర్ వరకు విడుదలైన చిత్రాలు పోటీ-పడనున్నాయి. అయితే మ్యూజిక్ కేటగిరీలో మాత్రం తుది గడువు 2025 అక్టోబర్ 15గా నిర్ణయించింది.




# బాలీవుడ్ సంచలన క్రైమ్ థ్రిల్లర్ లో శ్రీలీల

తెలుగమ్మాయి శ్రీలీల బాలీవుడ్ ప్రయాణం మొదలైన సంగతి తెలిసిందే. ఆషీకీ 3తో అమ్మడు హిందీ చిత్ర పరిశ్రమలోకి అడుగు పెడుతుంది. కిసిక్ బ్యూటీగా పాన్ ఇండియాలో సంచలనమైన తర్వాత వచ్చిన అవకాశం ఇది. దీంతో ఈ బ్యూటీఫుల్ లవ్ స్టోరీలో అమ్మడు ఎలా అలరిస్తుంది? అన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చిత్రం సెట్స్ లో ఉండగానే అమ్మడు మరో బాలీవుడ్ ఛాన్స్ అందుకున్నట్లు తెలుస్తోంది.

అయితే ఇది సంచలన వెబ్ సిరీస్ కావడం విశేషం. షాహిద్ కపూర్ ప్రధాన పాత్రలో రాజ్ అండ్ డీకే తెరకెక్కించిన ఫర్జీ ఎంత వెబ్ సిరీస్ ఎంత పెద్ద విజయం సాధించిందో తెలిసిందే. ఇందులో దొంగనోట్లు ముద్రించే వ్యక్తి పాత్రలో షాహిద్ నటన..ఆహార్యం ఎంతగానో అలరించింది. దీంతో ఇటీవలే ఈ సిరీస్ కు సీక్వెల్ గా పర్జీ 2ని కూడా ప్రకటించారు. ప్రస్తుతం స్క్రిప్ట్ పనులు వేగంగా జరుగుతున్నాయి.డిసెంబర్ లో షూటింగ్ ప్రారంభించాలని ప్లాన్ చేస్తున్నారు. దీనిలో భాగంగా షాహిద్ కి జోడీగా శ్రీలీలను పరిశీలిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. బాలీవుడ్ లో కొంత మంది యంగ్ భామలను ఇప్పటికే స్క్రీనింగ్ చేసినప్పటికీ వాళ్లకన్నా శ్రీలీల పర్ఫెక్ట్ గా ఆ రోల్ కి సూటువుతుందట. దీంతో ఆ పాత్రకు శ్రీలీల దాదాపు ఎంపిక ఖరారైనట్లేనని అంటున్నారు. మరి ఈ విషయాన్ని మేకర్స్ ధృవీకరించాలి.ఇప్పటి వరకూ రాజ్ అండ్ డీకే సౌత్ నుంచి సమంతకు పెద్ద పీట వేసారు. ఫ్యామిలీ మ్యాన్ 2 వెబ్ సిరీస్ లో అవకాశం ఇచ్చారు. అటుపై సీటాడెల్ లోనూ సమంతనే తీసుకున్నారు. కానీ ప్యామిలీ మ్యాన్ 3 లో ఛాన్స్ ఇవ్వలేదు. ప్రకటించిన సీటాడెల్ 2ని రద్దు చేసారు. కొత్తగా ఇప్పుడు రాజ్ అండ్ డీకే తమ వరల్డ్ లోకి శ్రీలీలను ఆహ్వానించడం ఇంట్రెస్టింగ్ గా మారింది. శ్రీలీల అక్కడా ప్రూవ్ చేసుకోగల్గితే రాజ్ అండ్ డీకే తో చాలా కాలం పాటు పనిచేసే అవకాశం ఉంటుంది.



# నేను అంతదూరం ఆలోచించను సార్: ప్రియదర్శి



నటుడిగా ప్రియదర్శి కెరియర్ ను పరిశీలిస్తే, ఆయన అంచలంచెలుగా ఎదగడం స్పష్టంగా కనిపిస్తుంది. కెరియర్ ఆరంభంలో హీరో మిత్రబృందంలో ఒకరుగా కనిపిస్తూ వచ్చిన ఆయన, ప్రస్తుతం హీరోగా వరుస సినిమాలు చేస్తూ వెళుతున్నాడు. రీసెంటుగా 'కోర్ట్' సినిమాతో హిట్ కొట్టిన ఆయన, 'సారంగపాణి జాతకం' సినిమాతో, ఈ నెల 25వ తేదీన ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఈ సినిమా ప్రమోషన్స్ తో బిజీగా ఉన్నాడు. " ఏదైనా ఒక కథ పట్టుకుని దర్శకుడు నా దగ్గరికి వస్తే, ఆ సినిమాను ఒప్పుకోవాలా వద్దా? అనే విషయాన్ని గురించి మరీ లోతుగా ఆలోచన చేయను. లెక్కలు వేసుకుని నిర్ణయాలు తీసుకోను. నేను ఒక ప్రేక్షకుడిగానే ఆ కథను వింటాను. ఆ కథ బాగుందని నాకు అనిపిస్తే, అప్పుడు నిజాయితీతో నా నిర్ణయం చెబుతాను" అని అన్నాడు. " ఈ కథను నేను కాకుండా వేరే హీరో చేస్తే నేను థియేటర్ కి వెళ్లి చూస్తానా? అని ఒక ప్రశ్న వేసుకుంటాను. తప్పకుండా వెళ్లి చూడవలసిన కథనే కదా అనిపిస్తే, అప్పుడు వెంటనే ఒప్పుకుంటాను. కథపై నాకున్న నమ్మకాన్ని నేను పరీక్షించుకుంటాను అంతే. అలా నమ్మిన కథనే 'కోర్ట్'. అంతే నమ్మకంతో 'సారంగపాణి జాతకం' చేశాను. తప్పకుండా సక్సెస్ అవుతుందనే ఆశిస్తున్నాను" అని చెప్పాడు.

# ఫ్రాంచైజీల్లో హిట్ స్ట్రాటజీ వేరే లెవెల్



మిగతా ఫ్రాంఛైజీలకు, సీక్వెల్స్‌తో పోలిసేహిట్‌యూనివర్స్‌కున్న ప్రత్యేకతే వేరు. చాలా వరకు సీక్వెల్స్ రెండు లేదా మూడు పార్ట్స్ అవ్వగానే ఎండ్ కార్డ్ వేయాల్సిందే. పెద్దగా చెప్పడానికి, కంటిన్యూ చేయడానికి ఏమీ ఉండదు. ఆడియన్స్ కూడా బోర్ ఫీలవుతారు. కానీ హిట్ సిరీస్ మాత్రం ఇందుకు పూర్తి భిన్నం. ఎందుకంటే ఇదొక డిఫరెంట్ జానర్ మూవీ ఫ్రాంఛైజీ. 2020లో ఫస్ట్ మూవీ హిట్ ద ఫస్ట్ కేస్‌ని విడుదల చేశారు. ఇందులో విశ్వక్‌సేన్ విక్రమ్ రుద్రరాజు అనే పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటించి ఆకట్టుకున్న విషయం తెలిసిందే. మర్డర్ మిస్టరీ నేపథ్యంలో శైలేష్ కొలను రూపొందించగా నాని నిర్మించారు. హిట్ సిరీస్‌లో మర్డర్ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ సినిమా విశ్వక్‌సేన్‌కు హీరోగా మంచి గుర్తింపుని అందించింది. హీరోగా విశ్వక్ మార్కెట్‌ని కూడా భారీగా పెంచేసి అతని కెరీర్‌లోనే డిఫరెంట్ ఫిల్మ్‌గా నిలిచింది. రూ.6 కోట్ల బడ్జెట్‌తో నిర్మిస్తే బాక్సాఫీస్ వద్ద రూ.11 కోట్లకు మించి వసూళ్లని రాబట్టింది. దీని తరువాత ఇదే ఫ్రాంఛైజీని కొనసాగిస్తూ హిట్ ద సెకండ్ కేస్ పేరుతో మరో సినిమా వచ్చింది. అడివి శేష్ ఇందులో పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటించాడుమీనాక్షీ చౌదరి హీరోయిన్‌గా నటించగా సైకో థ్రిల్లర్‌గా దీన్ని తెరకెక్కించారు. రూ.15 కోట్లతో నిర్మిస్తే అడివి శేష్, నాని క్రేజ్ కారణంగా ఈ మూవీ రూ.42 కోట్లు కలెక్ట్ చేసి ట్రేడ్ వర్గాలని ఆశ్చర్యపరిచింది. ఈ మూవీ ఎండింగ్‌లో హిట్ ద థర్డ్ కేస్‌కి సంబంధించిన విజువల్స్‌ని చూపించడం, ఇందులో నాని రూత్‌లెస్ కాప్ అర్జున్ సర్కార్‌గా పవర్‌ఫుల్ క్యారెక్టర్ లో కనిపించనున్నాడని క్లారిటీ ఇవ్వడంతో హిట్ 3పై అంచనాలు తారా స్థాయికి చేరాయి. ఇప్పటి వరకు విడుదలైన హిట్ 3 ప్రచార చిత్రాలు సినిమాపై మరింత హైప్‌ని క్రియేట్ చేశాయి. ఓవర్సీస్‌లో ఇప్పటికే రికార్డుల మోతమోగించడం మొదలు పెట్టిన ఈ సినిమా మే 1న భారీ స్థాయిలో రిలీజ్ కాబోతోంది. నాని కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లని రాబట్టే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు చెబుతున్న ఈ మూవీ ఎండింగ్‌లో హీరో కార్తి ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. అంటే హిట్ ఫోర్త్ కేస్‌లో కార్తీ హీరోగా కనిపించనున్నాడన్నమాట. ఇదే యూనివర్స్‌లో నందమూరి బాలకృష్ణ కూడా కనిపించే అవకాశం ఉందని ఇన్ సైడ్ టాక్. మిగతా సిరీస్‌లకు హిట్ సిరీస్‌కున్న ప్రత్యేకత కారణంగా దీని ఫ్రాంఛైజీలు నిర్మాతగా నానికి, డైరెక్టర్‌గా శైలేష్ కొలనుకు బోర్ కొడితే తప్ప హిట్ ఫ్రాంఛైజీలకు బ్రేక్ పడే అవకాశమే లేదు. అంటే హిట్ ఫ్రాంఛైజీ నుంచి వరుసగా సిరీస్‌లు వస్తూనే ఉంటాయన్నమాట

# మీ కలలను నిజం చేసుకోవాలనుకుంటున్నారా...

## అందుకు 'వేవ్స్' ఉందిగా!: చిరంజీవి

**కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో మే 1 నుంచి 4 వరకు వేవ్స్ సమ్మిట్**
**ముంబయిలోని జియో కన్వెన్షన్ సెంటర్ లో కార్యక్రమం**
**ప్రపంచస్థాయి ఆడియో విజువల్ దిగ్గజాల రాక**
**ఔత్సాహికులకు పిలుపునిచ్చిన మెగాస్టార్ చిరంజీవి**

ప్రపంచ స్థాయి ఆడియో విజువల్ ఎంటర్టయిన్మెంట్ శిఖరాగ్ర కార్యక్రమాన్ని తొలిసారిగా భారత్ లో నిర్వహించనున్నారు. వేవ్స్ (WAVES )పేరిట కేంద్ర ప్రభుత్వ సమాచార ప్రసార శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ భారీ ఈవెంట్ లో టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి కూడా పాలుపంచుకుంటున్నారు. చిరంజీవి వేవ్స్ సలహా సంఘంలో సభ్యుడిగా ఉన్నారు. ముంబయిలోని జియో కన్వెన్షన్ సెంటర్ లో మే 1 నుంచి 4వ తేదీ వరకు ఈ వేవ్స్ సమ్మిట్ జరగనుంది.

ఈ కార్యక్రమం గురించి తాజాగా ఓ ప్రోమో రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనాలంటూ ఔత్సాహిక కళాకారులకు చిరంజీవి పిలుపునిచ్చారు. "ఒక్కోసారి అనిపిస్తుంటుంటుంది... నేను కాలేజీలో స్టేజి ఎక్కి నాటకం వేయకపోయి ఉంటే ఏమై ఉండేవాడ్నో. మీలో చాలామందికి తెలుసు... ఆంధ్రప్రదేశ్ లోని మొగల్తూరు అనే చిన్న గ్రామం నుంచి పెద్ద ఆశలతో నేను సినీ రంగానికి వచ్చాను. కాలేజీలో వేసిన చిన్న నాటకంతో నా నటనా ప్రస్థానం ప్రారంభమైంది. నటుడ్ని అవ్వాలన్న పెద్ద




కలతో ఆ రోజు స్టేజి ఎక్కి నాటకం ద్వారా తొలి అడుగు వేశాను. ఇప్పుడు మీ వంటి ఔత్సాహికులకు వేవ్స్ తొలి వేదిక. వేవ్స్ ద్వారా కలలు సాకారం అవుతాయి... వేవ్స్ ద్వారా అవకాశాలు లభిస్తాయి. మీరు ఊహించకపోవచ్చు... ఇదే మీ లైఫ్ లో టర్నింగ్ పాయింట్ కావొచ్చు. ఇప్పుడు చెప్పండి... మీరు దిగ్గజాలను కలుసుకోవాలనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం... http://www.wavesindia.org/ పోర్టల్ లో మీ వివరాలను రిజిస్టర్ చేయించుకోండి... వేవ్స్-2025లో పాల్గొనండి... దీన్ని మీ లాంచ్ ప్యాడ్ లా మలుచుకోండి" అని చిరంజీవి ఆ వీడియోలో పిలుపునిచ్చారు.